

# విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 21, డిసెంబర్ 2023 | 8 పేజీలు


## 22న జరిగే రౌండ్‌టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

**విశాలాంధ్ర - కడప రూరల్ :** ఐదు సంవత్సరాల జగన్ పాలనలో అటకెక్కిన కడప జిల్లా అభివృద్ధిపై డిసెంబర్ 22న కడప ప్రెస్ క్లబ్ లో జరుగు రౌండ్‌టేబుల్ సమావేశం జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి నాలుగు దశాబ్దాలుగా రాజకీయ జీవితాన్ని ప్రసాదిస్తున్న కడప జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తానని తన తండ్రి ఆశయాలను నెరవేరుస్తానని నమ్మ బలికి ఓట్లు దండుకొని అసెంబ్లీ పార్లమెంటు స్థానాలను అన్నీ కైవసం చేసుకున్నారన్నారు. సొంత జిల్లా వాసి ముఖ్యమంత్రి అయితే జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తారన్న ప్రజల ఆకాంక్షను నెరవేర్చడంలో జగన్ ఘోరంగా విఫలమయ్యారన్నారు. ఉక్కు ఫ్యాక్టరీ ఊసే లేదు, పారుదల ప్రాజెక్టు పనుల్లో పురోగతి లేదు, మూతబడ్డ పరిశ్రమల

-2లో

# ఆడుదాం- ఆంధ్రకు ఏర్పాట్లు పూర్తి చేయండి

## – 26 నుంచి ఫిబ్రవరి 10 వరకు పోటీలు :కలెక్టర్

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:** ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులకు సూచించారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆడదాం ఆంధ్ర క్రీడా పోటీల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నమయ్య జిల్లా రాయచోటి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 26 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆడదాం ఆంధ్ర క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలకు సంబంధించి ఇప్పటికే క్రీడా సామాగ్రి అన్ని మండలాలలోని సచివాలయాలకు పంపడం జరిగిందన్నారు. ఇందులో ప్రధానంగా గ్రౌండ్ ప్రిపరేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలన్నారు. ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు స్వయంగా మైదానాలను పరిశీలించాలన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో ప్రతి ఆటకు సంబంధించి కనీసం రెండు జట్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 26 వ తేదీన ప్రారంభించే కార్యక్రమానికి సంసిద్ధత కోసం 25న మండల స్థాయి,మున్సిపాలిటీ స్థాయిలో సంబంధిత సిబ్బంది అందరితో సమన్వయ సమావేశం నిర్వహించాలన్నారు. ఎంపీడీఓలు, మునిసిపల్ కమీషనర్లు, నియోజక వర్గ ప్రత్యేక అధికారులు ప్రేక్షకులను మరియు క్రీడాకారులను సమన్వయం చేసి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేలా, మారుతున్న జీవన శైలిలోని ఒత్తిడిలను దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర ద్వారా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా క్రికెట్, వాలీబాల్, బాడ్మింటన్, కబడ్డీ, ఖో ఖో క్రీడలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, 15 సంవత్సరాల వయసు నిండి ఆసక్తి కలవారు పోటీలలో పాల్గొనవచ్చునన్నారు. గ్రామ స్థాయిలో పాల్గొని గెలిచిన వారికి మండల స్థాయిలో, మండల స్థాయిలో గెలిచిన వారికి జిల్లా స్థాయిలో, జిల్లా స్థాయిలో గెలిచిన వారికి రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. కావున అన్నమయ్య జిల్లాలోని క్రీడాకారులందరూ ఈ పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయిలో గెలిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల భిక్షాటన, ర్యాలీ

**విశాలాంధ్ర -రాజంపేట:** డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు చేపడుతున్న సమ్మె బుధవారానికి 9వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా బుధవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి అనంతరం అక్కడి నుంచి అగ్నిమాపక కేంద్రం మీదుగా ర్యాలీగా తరలి వెళ్లి దుకాణాల వద్ద భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ మాట్లాడుతూ ఒక్క అవకాశం అన్నందుకు జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకున్న పాపానికి మహిళలు రోడ్లెక్కి భిక్ష ఎత్తుకోవాల్సిన పరిస్థితి ఎదురైందని ఆరోపించారు. ఇన్నిరోజులుగా అంగన్వాడీలు ఇళ్ళు, కుటుంబాలను వదిలి రోడ్లెక్కి నిరసనలు చేపడుతున్నా రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. నీరసనలో మునిసిపల్ కార్మికులు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వా డీ కార్యకర్తలు రమాదేవి, సుజాత, ఈశ్వరమ్మ, శివరంజిని, విజయ, అమరావతి పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌ను విజయవంతం చేయండి

### – జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరాం పురుషోత్తం

**విశాలాంధ్ర-రాయచోటి:** జిల్లా కేంద్రమైన రాయచోటిలోని అర్చనా విద్యాసంస్థలలో ఈనెల 23 తేదీన జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించ బడుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన మూడు ప్రాజెక్టులు మాత్రమే జిల్లా స్థాయి జిల్లా స్థాయి ప్రదర్శనలో ప్రదర్శించాలన్నారు. టీచర్ కేటగిరీలో టీచర్ మాత్రమే తన ప్రాజెక్టును ప్రదర్శించాలని, విద్యార్థిని అనుమతించరని తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన ప్రాజెక్టులకు మరింత మెరుగులు దిద్ది జిల్లాస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచాలన్నారు. జిల్లాస్థాయికి ఎంపికై హాజరుకాని వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవు అన్నారు. జిల్లాస్థాయి ప్రదర్శన నుండి ఒక్కొక్క కేటగిరి నుండి మూడు ప్రాజెక్టుల చొప్పున మొత్తం తొమ్మిది ప్రాజెక్టులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

# అంతరిస్తున్న చిరుధాన్యాల పంటలు

## మొగ్గు చూపని రైతులు, ప్రోత్సహించని అధికారులు

**విశాలాంధ్ర-పులివెందుల:** కాలగమనంలో అంతరిస్తున్న చిరుధాన్యాల పంటలు అంతరిస్తున్నాయి. వీటిని తృణ ధాన్యాలు, ఆహార ధాన్యాలు అని కూడా పిలుస్తారు. రబీ సీజన్‌లో జొన్న, రాగి, కొర్ర, సజ్జ వంటి పంటలు సాగు చేయడం రైతులకు పరిపాటి: ఈ దఫా రబీ సీజన్ వచ్చిన చిరుధాన్యాల పంటలు కనిపించలేదు. వీటిని సాగు చేయాలన్న మక్కువ రైతులు చూపలేదు. అలాగని వీటిని సాగుచేయమని అధికారులు ప్రోత్సహించలేదు. నాలుగు దశాబ్దాల క్రితం నియోజకవర్గంలో విస్తారం గా సాగు చేసే చిరుధాన్యాల పంటలు నేడు కనీసం పదిశాతం కూడా కనిపించలేదంటే అతిశయోక్తిలేదు. ఒకప్పుడు వీటిని పండించిన రైతు అపురూపంగా చూసుకునేవారు. అలాగే పదికాలాల పాటు పదిలంగా ఉండేందుకు ఇంటి ముంగిట సమీపంలో పాతరలు, కందనాలు ఏర్పాటు చేసుకుని వాటిని నిల్వ చేసుకునే వారు. అటువంటి పాతరలు, కందనాలులు ఎక్కడా కనిపించలేదు. ఉన్నవాటిని కూడా పూడ్చివేశారు. అదే విధంగా ఏ కల్లం చూసినా చిరుధాన్యాలు రాసులు రాసులుగా కనిపించేవి. అంతేకాదు చిరుధాన్యాల వల్ల వివిధ రకాల పక్షులకు ఆహారంగా ఉండేవి. వాటి జీవనం కోసం రైతులు కూడా ఇళ్ల ముంగిట కంకులను వేలాడదీసేవారు కూడా. పంట నూర్పిడి వల్ల కల్లాలలో మిగిలిపోయిన ధాన్యాలు కూడా పక్షులకు ఆహారంగా ఉపయోగపడేవి. ఇలాంటి కనుమరుగైన నేపథ్యంలో పక్షిజాతి కూడా చాలా వరకు అంత రించింది. ఉన్న పక్షులు వాటి జీవనం కోసం అడవుల్లో తలదాచు కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాగే ఒకప్పుడు వీటిని నగదు రూపంలో వినియోగించేవారు. వీటి వల్ల గాలికాలం లేదా కరువు సంబవించిన సమయంలో ఆహార సమస్య ఎదురయ్యేదికాదని పెద్దలు చెబుతున్నారు. జొన్న, రాగి, కొర్ర సంగటి తినడం శరీరం కూడా దృడంగా ఉండేది. వ్యవసాయరంగంలో బలమైన పనులు కూడా అవలీలగా చేసేవారు. శరీర దృడత్వం అనేది స్పష్టమవుతోంది. కానీ నేడు 90శాతం మంది బియ్యంపైనే ఆధారపడ్డారు. పైగా చిరుధాన్యాల వంటకాలు తినడం వల్ల బిపి, షుగర్ తదితర దీర్ఘకాలిక వ్యాధులు కూడా నయమవుతాయి. ప్రస్తుత కాలంలో బిపి, షుగర్ వ్యాధి గ్రస్తులు చిరుధాన్యాలపైనే ఆధారపడ్డారు. సగటు మనిషికి దివ్య ఔషదంగా ఉపయోగపడే చిరుధాన్యాలు కళ్లెదుటే కనుమరుగుకావడం దురదృష్టకరం. ఇప్పుడు వీటి ధరలు కూడా ఆశాజనకంగా ఉన్నాయి. కావున ఆహార ధాన్యాల పంటలు సాగు చేయాలన్న ఆలోచన రైతులకు రావాలి, అలాగే వీటిని సాగుచేయమని అధికారులు కూడా ప్రోత్సహించాలి. అంతరించిపోయి ఆహారధాన్యాల పంటలు కళ్లముందు పునదర్శం కావాలని ఆశిద్దాం.

## బాబు షూరిటీ -భవిష్యత్‌కు గ్యారెంటీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు అసెంబ్లీ నియోజ కవర్గ పరిధిలో మండల కేంద్ర మైన ముద్దనూరులో బుధవారం పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకు లు, కార్యకర్తల ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి సూచనల మేరకు బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకోవడంతో పాటు జరగనున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ద్వారా చేకూరు ప్రయోజనాలను వివరించా రు. మినీ మేనిఫెస్టోలోని అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి: సీపీఐ

విశాలాంధ్ర-పులివెందుల: అంగన్ వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిం చాలని సీపీఐ పులి వెందుల ఏరియా సమితి కార్యదర్శి వెంకటరాములు డిమాండ్ చేశారు. స్థానిక తహ శీల్దార్ కార్యాలయం వద్ద ఎనిమిది రోజులుగా నిర్విరామంగా కొన సాగుతున్న అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమ్మెకు మంగళ వారం ఆయన సీపీఐ తరుపున సంఘీభావం తెలిపారు. ఇప్పటి కైనా ప్రభుత్వం దిగివచ్చి అంగన్వాడి సమస్యల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పులివెందుల అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటియు) ప్రాజెక్టు కార్యదర్శి సలీమా, కోశాధి కారి స్వప్న ,శ్రీలత ,ఉష, స్రవంతి, సుధా ,పులి వెందుల ప్రాంత అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

## ... జయప్రదం చేయండి

(మొదటి పేజీ తరువాయి) పునరుద్ధరణ ఊసే లేదు, నిర్మాణం, ఐటీ పరిశ్రమ అటకెక్కించబడి, కడప - బెంగళూరు రైల్వే నిర్మాణం లేదు, కూలిపోయిన బ్రిడ్జిలకు, దెబ్బతిన్న రోడ్లకు, తెగిపోయిన ప్రాజెక్టులకు మోక్షం లేదు. పట్టణాల్లో మౌలిక సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు, సుందరీకరణకు నిధులు లేవు, దళిత, బహుజనులకు రక్షణ లేదు, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు, మాట్లాడే వారిపై ముందస్తు అరెస్టులు చేస్తూ ల్యాండ్, శాండ్, మైన్, వైన్ మాఫియాను పెంచి పోషిస్తున్నారన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం జిల్లా ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని వారు ఆరోపించారు. ప్రతి ఏటా క్రిస్మస్, వైయస్సార్ జయంతి వర్ధంతి వేడుకల సందర్భంగా జిల్లా పర్యటనకు రావడం వేసిన శిలాఫలకా లపైనే శిలాఫలకాలు వేసుకుంటూ జిల్లా ప్రజలను మభ్యపెడుతూ జిల్లాకు తీరని ద్రోహం తలపెట్టారని తీవ్రంగా విమర్శించారు. జగన్ వైఖరిని ఎండ కొడుతూ డిసెంబర్ 23న శనివారం కడప ప్రెస్‌క్లబ్‌లో జరుగు రౌండ్ టేబుల్ సమావేశానికి జిల్లా అభివృద్ధిని కాంక్షించే వారందరూ రావాలని వారు కోరారు.

## ఏపీ కన్స్యూమర్ ఫోరం జిల్లా అవగాహన సదస్సు

విశాలాంధ్ర -సుండుపల్లి: ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ పురం విద్యార్థులకు అవగాహన సదస్సును అగ్రహారం ప్రాథమిక పాఠశాల నందు బుధవారం ఏపీ సి ఆర్ పి ఎఫ్ అవగాహన సదస్సులో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు నాగరత్న, ఉపాధ్యాయులతో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది పిల్లలకు ఆహార పదార్థాలు మరియు పరిశుభ్రత గురించి ప్లాస్టిక్ నిర్మూలిద్దాం బేటి పడావో బేటి బచావో క్రమశిక్షణతో శుభ్రత పాటించాలని ఈ అవగాహన సదస్సులో కార్యక్రమంలో రాయలసీమ ఇంచార్జ్ జోన్ ఎం దర్బార్ భాష మరియు మండల అధ్యక్షులు కే మణి మరియు అగ్రికల్చర్ అధ్యక్షులు ఎం అమ్మున్ నాయక్ పాల్గొనడం జరిగింది

# విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్య మంత్రి జగన్ పాలనలో విద్యారం గానికి అధిక ప్రాధాన్యత నిచ్చారని ఎంపీపీ చల్లా గంగాదేవి కొనియాడారు. వేముల కస్తూర్బా గురుకుల విద్యాలయంలో మంగళ వారం ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజును (ముందస్తు జన్మదిన వేడుకలు )పురస్కరించుకుని ఎంపీపీ గంగాదేవి, ఆమె భర్త వైసీపీ సీనియర్ నేత చల్లా వెంకటనారాయణల ఆధ్వర్యంలో విద్యార్థినీల కు దుప్పట్లు, విద్యా సామాగ్రితో పాటు విందు భోజనం ఏర్పాటు చేశారు. గంగాదేవి, వెంకట నారాయణ దంపతులు మాట్లాడుతూ విద్యారంగంలో వివిధ రకాల సంక్షేమ పథకాలు అమలు చేయడంతో సీఎం జగన్ దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలు సరికొత్త రూపాంతరం చెందాయన్నారు. అలాగే అమ్మఒడి పథకం ద్వారా విద్యార్థులకు జగన్ మేనమామగా పేరుగాంచా రన్నారు. విద్యాదీవెన, విద్యా వసతి దీవెన వంటి పథకాలు అమలు చేయడంలో సీఎం జగన్‌కు ఎనలేని ఖ్యాతి లభించిందన్నారు. ఇక వివిధ హాస్టళ్లలో కూడా ఏ ఒక్కటి కొరత లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. జగన్ అమలు చేసిన నవరత్నా లకు దేశవ్యాప్తంగా ఆదరణ లభిం చిందన్నా రు. అన్ని వర్గాల ప్రజలను సమానస్థాయిలో ఆదుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అన్నారు. జగన్ అమలు చేసిన అన్ని రకాల పథకాలకు విశేష ఆదరణ లభించడంతో మళ్లీ జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలంగా నాటుకు పోయిందన్నారు. విద్యార్థినీలను ఉద్దేశించి మాట్లాడు తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. భవిష్యత్‌లో మంచి ప్రయోకు లైతే అటు తల్లిదండ్రులకు ఇటు పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు తెచ్చినవారవుతారని తెలిపారు. పతి ఒక్కరూ క్రమశిక్షణతో చదువి ఉన్న త స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైసీపీ వేముల మండల కన్వీనరు నాగేళ్ల సాంబ శివారెడ్డి, జెడ్పీటీసీ మెంబరు కొగటం వెంకట బయపురెడ్డి, యురేనియ ఎస్ఎమ్ ఎస్ సీఈవో ఖలీల్‌బాషా, సొసైటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, సర్పంచులు నిర్మల, రామాంజనేయులు, నారాయణ స్వామి, చం, నాగపప, వ్యవసాయ సంఘం సభ్యులు రమాదేవి, మాజీ ఎంపీటీసీ చందా మల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పాల్గొన్నారు.

# డిపాజిట్లపై ఏపీజీబీ అధిక వడ్డీ చెల్లింపు: ఆర్ఎం

విశాలాంధ్ర-పులివెందుల: డిపాజిట్లపై అన్ని బ్యాంక్‌ల కంటే ఆంధ్రప్రగతిగ్రామీణ బ్యాంక్ అధిక వడ్డీ చెల్లిస్తుందని ఆ బ్యాంక్ రీజినల్ మేనేజరు పురుషోత్తమరెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలో మంగళవారం ఆయన పలు ప్రాంతాల కు వెళ్లి ఏపీజీబీ అందించే అన్ని సౌకర్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పండుగ ధమాకా ఆఫర్ కింద ప్రత్యేక డిపాజిట్ ప్రవేశపెట్టామన్నారు. ప్రగతి కుబేర్ కింద 444 రోజులకు మహిళా సీనియర్ సిటిజెన్లకు 7.85శాతం, అలాగే సీనియర్ సిటిజెన్లకు 7.80శాతం వడ్డీ చెల్లిస్తామన్నారు. అన్ని డిపాజిట్లపై త్రైమాసిక చక్రవడ్డీ పొందే అవకాశం ఉందన్నారు. అదే విధంగా పెట్టుబడి కింద అద్భుతమైన రాబడిని పొందే మరో అవకాశం కూడా ఉందని తెలిపారు. ఆన్‌లైన్ (ఇంటర్‌నెట్, మొబైల్) బ్యాంకింగ్ ద్వారా కూడా డిపాజిట్ చేసుకునే సౌలభ్యం ఉందన్నారు. తమ బ్యాంక్ ఏటీఎమ్ సౌకర్యం కూడా ఉందని, ఈ ఏటీఎమ్‌ను వినియోగించి దేశంలోని ఏ ప్రాంతం నుంచైనా నగదు డ్రా చేసుకోవచ్చన్నారు. డ్వాక్రా రుణాలు, విద్య, వ్యవసాయ, వ్యాపార, వాణిజ్య తదితర వాటికి విరివిగా రుణాలను అందిస్తామని తెలిపారు. మరెన్నో ఆకర్షణీయమైన పథకాలను సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిసిసి బ్యాంక్ జనరల్ మేనేజరు వీరారెడ్డి, శ్రీవారి ఆలయ పర్సనల్ ఇన్‌చార్జి మిట్టా శ్రీహరి, బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి పుల్లారెడ్డి, మెయిన్ బ్రాంచి సీనియర్ మేనేజరు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సైన్స్ ఫెయిర్‌కు బోయన పల్లె విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట మండలంలోని కొత్త బోయినపల్లి యస్.జె. యస్. యమ్. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల స్థాయి సైన్స్ ఫెయిర్ లో ప్రతిభ చాటారు.మంగళవారం మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ నిర్వహించారు.ఈ పోటీలో నీటి అలారం ప్రాజెక్టు లో బోయిన పల్లె విద్యార్థిని మండల స్థాయిలో 8వ తరగతి కి చెందిన లోహిత కు మొదటి బహుమతి సాధించి జిల్లా స్థాయికి చేరుకుం ది. మండల స్థాయిలో 7వ తర గతి కి చెందిన షమీరా గ్లోబల్ వార్మింగ్ మరియు మొఘల్ ఎంపైర్ ఆల్బమ్ ద్వితీయ స్థానం పొందారు. 8వ తరగతి కి చెందిన షాహిదా కిపంట రక్షణ లో 3వ బహుమతి సాధించగా బయాలజీ ఉపాధ్యాయు రాలు డి.శ్రీలత ను ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయురాలు భారతీ ఆధ్వర్యంలో ప్రతిభ చాటిన బాలికలను అభినందించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యా యులు టి.యం.డి. షఫీ, యస్.శారదా, పి.శివ య్య, పి.జనార్దన్, దండుసుబ్బారెడ్డి, క.వి.రమణ నాయుడు,యస్.వి.రామ రాజు, యన్.అమరావతి, ఏ.శివ ప్రసాద్, యస్. ప్రభాకర్ రావు, మజ్జారి చెన్న కేశవులు,పి.యల్. యన్.వి. ప్రసాద్ రావు, పి.డి.యం. ఈశ్వర్ నాయక్, పి.విజయ బాస్కర్, యం.రెడ్డి బాబు, బి.శేషగిరి,దార్ల శ్రీనివాసులు ఆచారి పాల్గొన్నారు.

## ఘనంగా జగన్ ముందస్తు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం ముఖ్యమంత్రి జగన్ ముందస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. జగన్ 51వ పుట్టినరోజును పురస్కరిం చుకుని మాజీ కౌన్సిలర్ కోళ్ల భాస్కర్, సూరిబ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గోటూరు చిన్నప్ప ముఖ్య అతిథిలుగా విచ్చేశారు. వీరి చేతుల మీదుగా రోగులకు, గర్భవతులు, వృద్ధు లకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. జగన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పౌరసరఫరాశాఖ డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనరు చంద్రమౌళి, వైసీపీ నాయ కులు ఖగేశ్వర్, దేవి, సోపాల వీర, శంకర్, వేంపల్లె రమణ, సుకూర్. హరి. సారాయిపల్లి గంగరాజు. శేషాద్రి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఆహారాన్ని అందించాలి: కమిషనరు

విశాలాంధ్ర-పులివెందుల: వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి దుకాణదారులకు సూచించారు. పట్టణంలో పలు ప్రాంతాలల్లో మంగళవారం హొటల్లను తనిఖీ చేశారు. ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు గానీ ప్లాస్టిక్ కవర్ల నందు పార్సిల్ కట్టడము గానీ,ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు హోటళ్ల యందు వినియోగించరాదని ఆదేశించారు. నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల వల్ల వివిధ అనర్థాలు చోటు చేసుకుంటాయన్నారు. వీటిని నిషేధించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను క్రయ, విక్రయాలు సాగించరాదని ఆయన సూచించారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.


## పేరుమార్పు

కరిమల్ల బాషా తండ్రి సయ్యద్ కరీమ్, ఇంటినెం. 1/20, కొనరాజుపల్లి గ్రామం & పంచాయితీ, ఒంటిమిట్ట మండలం, కడప జిల్లా. నా యొక్క పాస్‌పోర్టు నందు నా పేరు తప్పుగా వచ్చిది. నా పాస్‌పోర్టు నెం. 3202466. ఈ నెంబరు పాస్‌పోర్టు నందు సయ్యద్ బాషా బదులు కరిమల్ల బాషాగా పేరు మార్చాలని కోరుతున్నాను. పాతపేరు: సయ్యద్ బాషా. కొత్త పేరు: కరిమల్ల బాషా

బి. రామదాసు, బి.ఎ., బి.ఎల్., అడ్వకేట్, ఒంటిమిట్ట, కడప జిల్లా.

## ప్రిన్సిపాల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ వారి కార్యాలయం: కడప

లేఖ సంఖ్య /జి.యం.సి/ కడప / 2023 తేది : 20.12.2023

దినపత్రిక సాక్షి, ఈనాడు మరియు విశాలాంధ్ర పేపరు నందు ఇవ్వబడిన పులివెందుల మెడికల్ కాలేజ మరియు హాస్పిటల్ నందు ఇవ్వబడిన నోటిఫికేషన్ No.01/Comb/23 Dt.15.12.2023 లోని S.No.36 నందు గల జూనియర్ అసిస్టెంట్ కం కంప్యూటర్ అసిస్టెంట్ పోస్టులు కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేయబడునని ప్రకటించడం జరిగినది. కాని సదరు ఉద్యోగములు ఔట్ సోర్సింగ్ పద్ధతిన భర్తీ చేయవలసి ఉన్నందున తిరిగి మరియొక్క ప్రకటన ద్వారా ఇవ్వబడునని తెలియ చేస్తున్నాము. కావున పులివెందులకు చెందిన 32 జూనియర్ అసిస్టెంట్ కం కంప్యూటర్ అసిస్టెంట్ ఉద్యోగములు కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేయబడవని గమనించగలరు. కాంట్రాక్టు పద్ధతిలో దరఖాస్తు చేయవద్దని తెలియచేయడమైనది.

సం/- ఎ.డి.ఎం.ఇ./ ప్రిన్సిపాల్, ప్రభుత్వ మెడికల్ వైద్య కళాశాల, కడప

# దేవుని కడప చెరువుకు మహర్దశ ఎప్పటికో

**-సిఎం శిలాఫలకానికే దిక్కులేదు -పాత కడప చెరువు ప్రగతి కాగితాలు, గ్రాఫిక్స్ వీడియోల్లోనేనా!**
**నలుగురు నేతలు భూమి పూజ చేసినా పనులు ప్రారంభం కాలేదు : సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకటశివ**

విశాలాంధ్ర-కడప రూరల్ : సరిగ్గా నాలుగేళ్ల కిందట సిఎం శంకుస్థాపన చేసిన హైదరాబాద్ ట్యాంక్ బండ్ తరహా పాత కడప చెరువు ఆధునీకరణ పనుల ప్రగతి గ్రాఫిక్స్ వీడియోల్లో, కాగితాల్లోనే ఉండటం సిగ్గుచేటని సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకట శివ విమర్శించారు. బుధవారం 50వ డివిజన్ పాలెం పల్లెలో సిపిఐ శాఖా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వెంకట శివ మాట్లాడుతూ పాత కడప చెరువుపై నిర్మించే ట్యాంక్ బండ్ కడప నగరానికి తలమానికం అవుతుందని నమ్మ బలికిన ముఖ్యమంత్రి, అధికార పార్టీ నేతలు ప్రతి ఏటా అంచనాలు పెంచుకుంటూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. వైసీపీ నేతలు చెప్పే మాటలకు, చేసే శంకుస్థాపనలకు, ఆచరణకు చాలా తేడా ఉంటున్నారు. ముఖ్యమంత్రి అయ్యాక మొట్టమొదటిగా 2019 డిసెంబర్ 23న కడప రిమ్స్ వద్దకు విచ్చేసిన జగన్మోహన్ రెడ్డి 55 కోట్ల రూపాయల వ్యయంతో దేవుని కడప చెరువు ఆధునీకరణకు శంకుస్థాపన జరిగిందని, అనంతరం ఏడాదికి నలుగురు ప్రజా ప్రతినిధులు అంజద్ భాష, సురేష్ బాబు, రవీంద్రనాథ్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి లు పాత కడప చెరువు కట్టపై టెంకాయలు కొట్టి 58 కోట్లతో చెరువును అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకున్నా ఆచరణలో పనులు ప్రారంభం కాకపోవడం సిగ్గుచేటన్నారు. ఆచరణలో పాలకులు నిధులు ఇవ్వరు.. బిల్లులు ఇవ్వరని.. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు సైతం వెనకడుగేసిన దుస్థితి జగన్ ప్రభుత్వంలో ఉందని విమర్శించారు. కడప నగరం చుట్టూ విస్తరిస్తున్న నేపథ్యంలో నగరవాసికి ఆటవిడుపు కోసం అవసరమైన పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేసేందుకు తక్షణం నిధులు విడుదల చేసి పనులను సత్వరమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు టక్కోలి మనోహర్ రెడ్డి, నాగిరెడ్డి, శేఖర్ రెడ్డి, పకీరప్ప, కొండయ్య, సుబ్బయ్య, నాగరాజు, వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులచే విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర-సిద్దవటం : మండల కేంద్రమైన సిద్దోటం బస్టాండ్ నందు కొంతమంది ఉదయాన్నే మద్యం విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో బుధవారం ఉదయం 5 గంటలకు గంగమ్మ గుడి చుట్టుపక్కల ప్రాంతాల్లో సిద్దవటం మండల ఎస్సై పెద్ద ఓబన్న ఆదేశాలతో దుకాణదారులకు గ్లాసులు వాటర్ ప్యాకెట్లు విక్రయించవద్దని దుకాణదారులకు తెలియజేశారు. ఎవరైనా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం తెలపాలని దుకాణదారులకు తెలియజేశారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సై పెద్ద ఓబన్న అక్రమ ఇసుక రవాణా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై ఉక్కు పాదం మోపడం పట్ల మండల ప్రజలు హర్షిస్తున్నారు. కొన్ని పల్లె ప్రాంతాల్లో నిఘా వేగవంతం చేసి అక్రమ ఇసుక రవాణా అక్రమ మద్యం సేవిస్తూ బహిరంగ ప్రదేశాల్లో ఉన్న మందుబాబులపై ఉక్కు పాదం మోపాలని ప్రజలు తెలియజేశారు.

## కంటి వైద్యం కోసం ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - వల్లూరు : వల్లూరు గ్రామానికి చెందిన బాబుకి కంటి ఆపరేషన్ నిమిత్తం 50 వేల రూపాయలు ప్రొద్దుటూరులోని ఆదరణ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ అందజేశారు. బుధవారం బాలుని చికిత్స నిమిత్తం బాలుడి కుటుంబానికి 50 వేలు చెక్కు అందజేశారు. వల్లూరు గ్రామానికి చెందిన బేబీ జాన్ కు చిన్న బాబు ఉన్నాడు. బాబు కంటికి సంబంధించి ట్రాబి క్యూలాక్టమి అనే వ్యాధితో బాధపడుతూ ఆ బాలుని కంటి ఆపరేషన్ కొరకు 5 లక్షలు అవసరం కాగా కమలాపురంలోని మదర్ తెరెసా సేవాసమితి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు జూటూరు విజయకుమార్ తన స్నేహితులకు చెప్పగా ముత్యాలపాటి విశ్వనాథకు తెలియజేయడంతో అందుకు స్పందించి అతను ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున బాలునికి చికిత్స కోసం 50 వేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ అధ్యక్షుడు విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశికి ఎమ్మెల్యేకి ఆహ్వానం

విశాలాంధ్ర- రామాపురం : మండలంలోని కుమ్మరపల్లె గ్రామం కంభరాయిని కొండపై వెలసిన శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ మహా విష్ణువు దేవస్థానం నందు వైకుంఠ ఏకాదశి సందర్భంగా 22 నుంచి 24 వ తేదీవరకు నిర్వహించే పూజలలో పాల్గొనాలని ఆలయ ధర్మకర్త ముక్కోటి బసిరెడ్డి బండపల్లి కుమ్మరపల్లి గ్రామ ప్రజలు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ని బుధవారం ఆహ్వానించారు. 22వ తేదీన ప్రత్యేక పూజలు, హోమాలు,23 వ తేదీన శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు,ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు శ్రీ మహా విష్ణువు దర్శనం, విష్ణు సహస్రనామ పారాయణం,విశేష చండీ సప్త సతి హనము,సామూహిక సత్యనారాయణ వ్రతము,హోమాలు,24 న ఆదివారం శ్రీ దేవి భూదేవి సమేత మహా విష్ణువు కళ్యాణ మహోత్సవం తదితర కార్య క్రమాలును అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుచున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి మాజీ ఎంపిపి జనార్ధన్ రెడ్డి,జెడ్ పి టిసి మాసన వెంకట రమణ,, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కోటి బసిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్ రెడ్డి,వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు ,సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, సర్పంచ్ లు నాగభూషన్ రెడ్డి, రఘు రామయ్య, ఎంపిటిసి రేఖంనారాయణ, ఉప సర్పంచ్ మామిళ్ళ శివ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి కోసం ఉపాధ్యాయుల కృషి అభినందనీయం

**ప్రవాస భారతీయులు డాక్టర్ ఫణిరాజ కుమార్**

విశాలాంధ్ర-కాశినాయన : కాశినాయన మండలం లోని రెడ్డికొట్టాల ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి అభినందనుయమని అమెరికాలో నివాస ముంటున్న హరిత ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఫణి రాజకుమార్ అన్నారు. బుధవారం ఆయన హరిత ఫౌండేషన్ సభ్యులతోకలిసి రెడ్డికొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ప్రధానోపాధ్యా యులు రవీంద్ర బాబు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఫణి రాజకుమార్ మాట్లాడుతూ చదువుతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించ గలరన్నారు. రెడ్డికొట్టాల ప్రాథమికోన్నత పాఠశాల చాలా బాగుందని ప్రశంసించారు. విద్యార్థులతో సంభాషించి ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. సినీ నటులు ఆర్.వి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు వినయ విధేతలు, పెద్దల పట్ల గౌరవం, బాల్యం నుండే సామాజిక సేవ అలవరచుకోవాలన్నారు. హరిత ఫౌండేషన్ సభ్యులు జన నివాస్ దాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు చక్కగా చదువు కుంటున్నారంటూ ప్రశంసించారు. విద్యా, సామాజిక రంగాలలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్ అందిస్తున్న సేవలు అభినందనీయమని హరిత ఫౌండేషన్ సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాదాపీర్, వాకా చంద్ర శేఖర్, మహేష్ కుమార్, సురేష్ కుమార్, విజయలక్ష్మి, పరిమళ జ్యోతి, హరిత ఫౌండేషన్ సభ్యులు ప్రసాద్, జన నివాస్ దాస్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్లు ఆవిష్కరించిన మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి చేతుల మీదుగా కె.వి.పల్లి మండల యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, కె.వి. పల్లి మండల జెడ్పీటీసీ గజ్జల శ్రుతి శీన్ రెడ్డి ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ గావించారు. అనంతరం మండల అభివృద్ధి, సమస్యలు, తతితర అంశాలను మంత్రితో చర్చించారు. మంత్రి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరమణ,పెద్దిరెడ్డి రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ నిబంధనలు పాటిద్దాం

**డాక్టర్: చంద్రశేఖర్ నాయక్**

విశాలాంధ్ర-పీలేరు: కోవిడ్ జె యన్ -1 కొత్త వేరియంట్ తో భయం వద్దని, ముందస్తు ఆరోగ్య నియమాలు పాటిస్తూ మనల్ని మనం కాపాడుకొనుటకు సిద్ధంగా వుండామని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ అన్నారు. బుధవారం గూడరేవుపల్లి గ్రామంలో కోవిడ్ జెయన్ - 1 – వ్యాధి ఉనికి అంశముపై అవగాహన కార్యక్రమం డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గత కోవిడ్ ,దాని విస్తృతి, అనుభవాలను దృష్టిలో పెట్టుకొని,తరచూ శాస్త్రీయంగా తరచూ మాస్కులు చుట్టుకోవడం, తగ్గినప్పుడు తుమ్మినప్పుడు మూతికి ముక్కుకు గుడ్డ అడ్డు పెట్టుకోవడంతగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జ్వరం, ఒళ్లునొప్పులు ,నీరసం, జలుబు, దగ్గు, శ్వాస తీసుకోడంలో ఇబ్బంది లాంటి పరిస్థి వుంటే నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స నిమిత్తం రావాలని,వ్యాధులు గుర్చి ప్రభుత్వ అధికారిక ప్రకటల్ని గమనిస్తూ,ఇతరుల అసధి కారిక పోకడలు నమ్మవద్దని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పర్యవేక్షకులు కృష్ణయ్య, ఏఎన్ఎం ఫామున్నిసా, సిహెచ్ఓ లావణ్య, ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## పెండ్లిమర్రి మండల తాసిల్దార్‌ను సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రభుత్వ భూములు కాపాడలేని పెండ్లిమర్రి మండల తాసిల్దార్ ను సస్పెండ్ చేసి కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ప్రభుత్వ భూములు కాపాడాలని బుధవారం కడప సబ్ డివిజనల్ కలెక్టర్ (ఆర్డిఓ) మధుసూదన్‌కి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేసి.బాదుల్లా, ఉలవలపల్లి గ్రామ ప్రజలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో రోజు,రోజుకు వంక వాగు,గుట్ట,కొండ సంబంధించిన ప్రభుత్వ భూములు సైతం వదలకుండా అధికార పార్టీ నాయకులు కబ్జాల పరంపర కొనసాగిస్తున్నారు అన్నదానికి నిదర్శనం పెండ్లిమర్రి మండలం కొండూరు గ్రామపం చాయతీ ఉలవలపల్లె సర్వే నెంబర్ 1 లో గుట్ట,కొండ పోరంబోకు సుమారు 100 ఎకరాల భూమిని సాక్షాత్తు పెండ్లిమర్రి మండల తాశిల్దార్ ఉదయ భాస్కర్ సాక్షిగా గత రెండు రోజులుగా ప్రొక్లియన్స్ పెట్టి చదును చేస్తున్నారని ఆరోపించారు. గత రెండు రోజులుగా స్థానిక ప్రజలు శివప్రసాద్ రెడ్డి, వెంకట రెడ్డి, వెంకటకొండారెడ్డి, ఓబులేసు, బాలాజీ తదితరులు రెవెన్యూ అధికారులకు, తాసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం బాధాకరంగా ఉందన్నారు. కబ్జాకు పాల్పడుతున్న రామకృష్ణారెడ్డి, గురుదీప్ రెడ్డి బ్రదర్స్ వారే 2013 సంవత్సరంలో సదరు భూమిని పశువులు జంతువులు తిరిగేందుకు, మేత మేసేందుకు అవసరమని రెవెన్యూ అధికారులకు తెలియజేసి ప్రస్తుతం కబ్జాకు పాల్పడడం కంచె చేను మేసే విధంగా ఉందని వ్యంగంగా అన్నారు. స్థానిక ఎమ్మెల్యే రవీంద్ర నాథ్ రెడ్డి అనుచరులుగా చెప్పుకుంటూ ఎలాంటి రికార్డులు లేకపోయినా చదును చేస్తే సరిపోతుందా అని ప్రశ్నించారు. కబ్జాలకు పాల్పడుతున్న ఎంతటి వారైనా సరే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## శ్రీకృష్ణ మెడికల్ ఏజెన్సీవారిచే మందుల పంపిణి

విశాలాంధ్ర-పీలేరు: తిరుపతి-తిరుమల దేవస్థానానికి వైకుంఠ ఏకాదశమికి నడచి పోవు భక్తులకు పెద్ద గొట్టి గట్టు శివాలయం దగ్గర పీలేరుకు చెందిన శ్రీ కృష్ణ మెడికల్ ఏజెన్సీ నిర్వాహకులు సురేంద్ర ఉచితముగా మందులు పంపిణీ చేశారు. సుమారుగా 2000 రెండు వేల మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతు సుదూర ప్రాంతాల నుంచి భక్తితో తిరుమలకు వెళ్ళుతుంటారని, అందులో ముఖ్యమైనది వైకుంఠ ఏకాదశి సందర్భంగా అధిక సంఖ్యాలో భక్తులు వెళుతున్న నేపథ్యంలో వారి ఆరోగ్య రీత్యా దృష్టిలో పెట్టుకొని శ్రీకృష్ణ మెడికల్ ఏజెన్సీ నుంచి మందులు ఉచితంగా పంపిణి చేశారు.

## గడప,గడప ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో రాకేష్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: గడప,గడప ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవీ.శ్రీనాథ్ రెడ్డి తనయుడు జీవి.రాకేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతు సీఎం జగనన్నను ప్రజలు అశీర్వధించాలని, మరో 30ఏండ్లుసీఎంగా జగన్మోహనరెడ్డి కావాలని ప్రజలు తమ దీవెనలతో అశీర్వధించాలని కోరారు. గడప గడప ప్రోగ్రాంలో మరియు వార్డు బాట కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు మరియు సర్పంచ్ షేక్ జీనత్ షఫీ వార్డు బాట కార్యక్రమంలో భాగంగా తిలక్ రోడ్ ఎన్టీఆర్ నగర్ మరియు ప్రకాశం రోడ్డు పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని తక్షణమే పరిష్కరిస్తూ ఆత్మీయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి యువ నాయకులు జీవి రాకేష్ రెడ్డి, సర్పంచ్ షేక్ జీనత్ షఫీ, మైనారిటీ జనరల్ సెక్రెటరీ హుమయున్, ఎస్వీఎస్ కళ్యాణ మండపం చైర్మన్ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ జైపాల్ రెడ్డి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నరేష్, వైయస్సార్సీపీ యూత్ నాయకులు జావిద్, మరియు ఏఎస్ మూడవ సచివాలయ కన్వీనర్ సునీల్ రెడ్డి, ఏ ఎస్ హబీబ్, సచివాలయ కన్వీనర్ అరుణ 12వ వార్డు నెంబర్ శ్రీనాథ్, కూన సత్యం సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు గృహసారథులు, వాలంటీర్లు, పంచాయితీ కార్మిక సిబ్బంది పాల్గొన్నారు.

## మానిసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం

### బెటాలియన్ కమాండెంటు శ్రీనివాసరావు

విశాలాంధ్ర-సిద్దవటం : మానిసిక ఉల్లాసానికి, దేహ దారుడ్యానికి క్రీడలు ఎంతో అవసరమని 11వ ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంటు ఎన్. శ్రీనివాసరావు తెలిపారు. సిద్దవటం మండలంలోని భాకరాపేట గ్రామ సమీపంలో ఉన్న11వ ఏపీఎస్పీ బెటాలియన్ లో బుధవారం 16వ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ 2023 మీట్ పోటీలను కమాండెంట్ పావురాన్ని గాలిలోకి వదిలి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటగా బెటాలియన్లోని కంపెనీల పోలీసులు కవాతు నిర్వహించగా కమాండెంటు వారికి వందన స్వీకారం గావించారు. తరువాత పోలీసు సిబ్బంది మార్చ్ ఫాస్ట్ చేశారు. అనంతరం కమాండెంటు మాట్లాడుతూ ఈ క్రీడోత్సవాలు మనలో ఉన్నటువంటి మానసిక ఉల్లాసానికి, ఐక్యతకు ప్రత్యేకతగా చెప్పుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంటు కె. ప్రభుకుమార్, అసిస్టెంటు కమాండెట్లు వి. కేశవరెడ్డి, కె. వెంకట్ రెడ్డి, వి. విజయప్రసాద్, ఎన్.డి. ప్రసాద్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం అంగన్వాడీలను నమ్మించి మోసం చేసింది

### సుండుపల్లెలో 9 వ రోజు కొనసాగిన నిరసన-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుక్కే విశ్వనాథ నాయక్ -ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్

విశాలాంధ్ర - సుండుపల్లె : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీలను ముఖ్యమంత్రి నమ్మించి మోసం చేశారని 2014లో ప్రతిపక్షంలో ఉన్న వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో అంగనవాడిలకు చెప్పిన హామీలను తీర్చకపోగా జీతభత్యాలు పెంచమని రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు వారి ఆవేదన వ్యక్తం చేస్తుంటే సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు భూక్య విశ్వనాథ నాయక్ ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ నాగేశ్వరులు పేర్కొన్నారు. నిర్వాదిక సమ్మె 9 రోజులుగా చేస్తుంటే మా గోడు వినకుండా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో అంగన్వాడీ కేంద్రాలను తాళాలను పగలగొట్టి తెరిపించే కార్యక్రమాన్ని చేపడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేకుంటే సమ్మెను విరమించేది లేదని 9వ రోజు నిరసనలో భాగంగా చెవుల్లో పువ్వులు పెట్టుకొని వినూత్న నిరసన చేశారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(ఏఐటీయూసీ) సుండుపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు నాయకులు సుజాత,సంధ్య, రామతులసిలు ఆరోపించారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు జీతాలు పెంచుతామని చెప్పిన ప్రకారం న్యాయమైన కోరికలు తీర్చాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి వర్కర్లు ఎక్కడ ఎలాంటి దౌర్జన్యాలకు పాల్పడం లేదని శాంతియుత వాతావరణంలో నిరసన చేపడుతున్నట్లు ఈ ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ లీడర్లు లోకేశ్వరి,రజిని,అనురాధ, ఇందిరా,భారతి,నాగరాజమ్మ, అన్ని గ్రామాల అంగన్వాడి వర్కర్లు,హెల్పర్లు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో పుట్టా

విశాలాంధ్ర - మైదుకూరు : ఖాజీపేట మండలం పుల్లూరు పంచాయతీ సరంఖాన్ పేట లో బాబు షూరిటీ భవిషత్తు గ్యారంటీ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మైదుకూరు టిడిపి ఇన్ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ప్రతి ఇంటింటి కీ వెళ్లి అక్కచెల్లమ్మలను,ప్రజలను కలిసి బాబు ప్రకటించిన మ్యాని ఫోస్ట్ లోని మహాశక్తి పథకం గురించి వివరించడం జరిగినది. కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు,మహిళలకు జిల్లా లో ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం,చదువుకునే పిల్లలకు ఒక్కరికీ 15 వేలు,నిరుద్యోగ భృతి 3 వేలు,మహిళకు నెలకు 15 వందలు తదితర పథకాలను ప్రచా రం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి పల్లె లక్ష్మిరెడ్డి,అచ్చుకట్ల జిలాన్,ఫారూఖ్, జండాల భాష,కమలాపురం గౌస్, ఖాసింపీరా, షమీ, నూరుల్లా, ఆశీఫ్, జలీల్, ఖాదీరుల్ల, ప్రతాప్ రెడ్డి,నంద్యాల సుబ్బయ్య,శివారెడ్డి,జి సుబ్బయ్య, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలం ఎన్.యర్ర పల్లె గ్రామ పంచాయితీ పరిధి లోని సుంకుల గారి పల్లె ప్రాథమికో న్నత పాఠశాల నందు. అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో విద్యాజ్యోతి పథకం ద్వారా పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు విద్యాసామాగ్రి నోట్ పుస్తకాలు ,పెన్సిల్, రబ్బర్లు,మెండర్లు, పేస్ట్ మరియు బ్రెష్ మొదలగునవి ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నంద్యాలం పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకేపాటి వెంకట రమణయ్య మాట్లాడుతూ బాగా చదువుకొని ఉన్నత లక్ష్యాలతో,ఆశయాల తో ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు. తల్లిదండ్రులకు గురువులకు గుర్తింపు తీసుకురావాలని అన్నారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు నాగ లక్ష్మిదేవి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు చేయూతనం దించడం మంచి హర్షించదగ్గ విషయమని కావున వారిచ్చే విద్యాసామాగ్రిని సద్వినియోగం చేసుకొని, ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా ప్రతిరోజు బడికి వచ్చి బాగా చదువుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యా అమృత్ మహోత్సవం ప్రాజెక్ట్ ద్వారా జాతీయ స్థాయిలో మొదటి స్థానం లోకి తీసుకురావడానికి కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగ లక్ష్మీదేవి ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం వాగ్దాడం శివ శంకర్, నేస్తం సేవా సంస్థ కోగటం కొండారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయురాలు వరలక్ష్మి, వహీదా లు పాల్గొన్నారు.

## గిరిజనులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి:సిపిఐ డిమాండ్

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నియోజకవర్గంలోని కె.వి పల్లి మండలం మఠంపల్లి గ్రామపం చాయతీ లోని కలికిరి వాండ్లపల్లిలో నివాసం ముంటున్న నిరుపేద గిరిజన కుటుం బాలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని అదేవిధంగా అన్యాకాంతం అవుతున్న ప్రభుత్వ భూములు కాపాడాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ ఆధ్వర్యంలో గిరిజనులు, బాధితుల తో కలిసి స్థానిక తాహాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి పి ఎల్ నరసింహులు, గిరిజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ నాయక్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సాంబశివ, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమృతేజ సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం, ఆ పార్టీ నాయకులు జగనన్న కాలనీల పేరుతో ప్రతి ఒక్కరికి ఇల్లు ఇచ్చామని డబ్బాలు కొట్టుకుంటున్నఈ ఇల్లు లేని గిరిజనులు వారి కంటికి కనపడలేదాని ప్రశ్నించారు. ఒకపక్క ఎంపీ వీళ్లకు కలికిరి వాండ్లపల్లి సర్వేనెంబర్ 70/1 లో ఉన్న ప్రభుత్వ భూమిలో ఇల్లు కేటాయించాలని చెప్పిన తర్వాత రెవెన్యూ అధికారులు స్థలం చూపించిన తర్వాత గిరిజనుల గుడిసెలు వేసుకుంటే ఎమ్మెల్యే వద్దన్నారని ఇక్కడ మీకు ఇల్లు ఇచ్చేది లేదు మీరు పాడుబడిన ఊరిలో స్మశానం పక్కలో ఇల్లు చూపిస్తాం ఇక్కడ ఖాళీ చేయండని ఏ రెవెన్యూ అధికారులైతే స్థలం చూపించారో వారే పోలీసుల సహకారంతో గుడిసెలు పీకేయడం జరిగింద న్నారు. కలకడ సిఐ గిరిజనుల ఇంటి స్థలాల విషయంలో ప్రత్యేక చొరవ ఎందుకు తీసుకుం టున్నారో అర్థం కాలేదు అన్నారు. వెంటనే గిరిజనులకు వారు గుడిసెలు వేసుకున్న చోటే ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు నాయ కులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు (శ్రీకాంత్,డప్పు కళాకారుల జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, గిరి, శివ, రమణ, చంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏటిఎం ఏ గ్రేడ్ మోడల్ పరిశీలన

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి ఏటీఎం మోడల్ ను ఈ దినం ప్రకృతి వ్యవసాయ శాఖ రాష్ట్ర కన్సల్టెంట్ సురేందర్ రెడ్డి మరియు అన్నమయ్య జిల్లా వైయస్సార్ కడప జిల్లాల ప్రకృతి వ్యవసాయ శాఖ అధికారి డిపి ఎం కె రామకృష్ణ రాజు సుండుపల్లి గ్రామంలోని సిద్ధారెడ్డి గారి పల్లికి చెందిన షేక్ షబానా సాగు చేసిన పంటలను మరియు ద్రవ జీవామృతం ఘనజీవామృతము వాడడం వలన మండల సమైక్య ఓబియలకు ఎక్స్పోజర్ విసిట్ లో తెలపడం జరిగినది. ముఖ్యముగా ప్రకృతి వ్యవసాయ విధానం వలన రైతులకు ఖర్చులు తగ్గుతాయని భూమి యొక్క జీవవైవిధ్యం మారుతుందని రసాయన రహిత కూరగాయలు ఆకుకూరలు తినడం వలన ఆరోగ్యంగా ఉంటారని సురేందర్ రెడ్డి తెలిపారు ప్రకృతి వ్యవసాయ శాఖ అధికారి గారైన రామకృష్ణ రాజు మాట్లాడుతూ భూమి లేనటువంటి రైతులకు లీజు ద్వారా ఒక ఎకరం పొలంలో వారికి జీవనోపాదులు కల్పించిన వారవుతారని ద్రవ జీవామృతాన్ని తయారీ విధానాన్ని గురించి డెమో ద్వారా సేసి చూపించడం జరిగినది. పదార్థాలు 200 లీటర్ల నీళ్లను ఒక డ్రమ్ములో తీసుకోవాలని అందులో 10 కేజీల దేశ వాలి ఆవు పేడను తీసుకోవాలని 10 లీటర్ల ఆవు మూత్రాన్ని పప్పు దినుసుల పిండి రెండు కేజీల బెల్లాన్ని తీసుకొని గుప్పెడు పుట్ట మట్టి తీసుకొని అందులో వేసి తయారు చేసుకోవచ్చని తెలిపారు. ద్రవ జీవామృతాన్ని 48 గంటల తర్వాత పారించే విధానంలో గాని స్ప్రే చేసే విధానంగా గాని వాడవచ్చని తెలిపారు తర్వాత మండల సమైక్య ఏపిఎం శ్రీనివాసులు మాట్లాడుతూ మేము వివో వివో గ్రామ సంఘాల సమావేశములలో గాని మండల సమ్మెకు సమావేశాలలో కూడా ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో కలిసి ముందుకు తీసుకెళ్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఏ టి సి నాయక్ సీసీ లు శంకర్ నాయక్ సిద్దయ్య మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎంప్టీ బాలాంజనేయులు ఎంసీపీ ఎం సి ఆర్ ఐ సి ఆర్ పి 1, 2.సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ హబ్‌గా కడప

## 23న చేతుల మీదుగా సూపర్ స్పెషాలిటీ, మానసిక వైద్యశాల, క్యాన్సర్ కేర్ ఆసుపత్రులు ప్రారంభం

## ఇప్పటికే రిమ్స్ ,డెంటల్ ఆసుపత్రి కళాశాలల ద్వార వైద్య సేవలు

**విశాలాంధ్ర -కడప :** కడప నగరం మెడికల్ హబ్ గా రూపు దిద్దుకొంటోంది. జిల్లా వాసులు వైద్య సేవలు పొందేందుకు అనేక వ్యయ ప్రయాసాలతో పొరుగు జిల్లాలకు వెళ్లి వైద్య సేవలు పొందే వారు. జిల్లా వాసి వై.ఎస రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో జిల్లా వాసుల ఇబ్బందులను గుర్తించి రాజీవ్ గాంధీ ఇన్సిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్), డెంటల్ ఆసుపత్రి ఏర్పాటు చేశారు. ఈ ఆసుపత్రులకు అనుబంధంగా మెడికల్ కళాశాల, డెంటల్ కళాశాల ఏర్పాటు చేశారు. ఈ కళాశాలలో అభ్యసించిన వైద్య విద్యార్థులు డాక్టర్లు అయి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం రాజశేఖర్ రెడ్డి కుమారుడు, ముఖ్యమంత్రి వై.ఎస జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో దాదాపుగా రూ.280 కోట్లతో రిమ్స్ ప్రాంగాణంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి , మానసిక వైద్యశాల, క్యాన్సర్కేర్ ఆసుపత్రి ఏర్పాటు చేశారు. అలాగే ఎల్.వి ప్రసాద్ ఐ రీసెర్చ్ ఇన్సిట్యూట్ లను ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ ఆసుపత్రులను ఈనెల 23 వ తేదీన ప్రారంభించనున్నారు. ఈ ఆసుపత్రులన్ని రిమ్స్ లో ఏర్పాటు చేయడంతో " కడప నగరం మెడికల్ హబ్ " గా రూపు దిద్దుకుంటోంది. దివంగత ముఖ్యమంత్రి వై. ఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్)లో 750 పడకల ఆసుపత్రి, డెంటల్ కళాశాల ఏర్పాటు చేశారు. ఈ ఆసుపత్రులకు అనుబంధంగా మెడికల్, డెంటల్ కళాశాలు ఏర్పాటు చేశారు. దీంతో ప్రజలు మెరుగైన వైద్యసేవలు పొందుతున్నారు. రిమ్స్ లో ప్రతి రోజూ ఔట్ పేషంట్స్ 1500 నుండి 1800 వైద్య చికిత్స లు పొందుతుండగా, ఇన్ పేషంట్స్ 250 నుండి 300 మంది వైద్య సేవలు పొందుతున్నారు. వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే జిల్లా వాసులకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో సూపర్ స్పెషాలిటీ, మానసిక వైద్యశాల, క్యాన్సర్ ఆసుపత్రి, ఎల్.వి ప్రసాద్ ఐ ఆసు పత్రులకు నిర్మాణా లకు శంకు స్థాపనలు చేశారు. ఈ ఆసు పత్రులు నేడు నిర్మా ణాలు పూర్తి చేసు కోవడం తో ముఖ్య మంత్రి ప్రారంభించ నున్నారు. దీంతో జిల్లా వాసులే కాకుండా పొరుగు జిల్లాల వాసులు వైద్య సేవలు పొందనున్నారు.

**452 పడకలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి:** రూ.125 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించారు. ఈ ఆసుపత్రిలో10 సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందునున్నాయి. మెడికల్ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు కార్డియాలజీ,న్యూరాలజీ, మెడికల్ గ్యాస్ట్రో ఎండ్రోలాజి,నెఫ్రాలజీ వైద్య సేవలు అందనున్నాయి. అలాగే సర్జికల్ సూపర్ స్పెషాలిటీ సేవలు..... కార్డియో తొరసిక్, మరియువ్యాస్కులర్ సర్జరీ,న్యూరో సర్జరీ,సర్జికల్ గ్యాస్ట్రో లాజీ, యురాలజీ, ప్లాస్టిక్ సర్జరీ,పెడిట్రిక్ సర్జరీ సేవలు అందునున్నాయి. సూపర్ స్పెషాలిటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సురేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి చొరవ తో జిల్లా వాసులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందునున్నాయన్నారు . పొరుగు జిల్లాలకు వెళ్లకుండా ఇక్కడే అన్ని రకాల వైద్య సేవలు అందనున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

**మానసిక వైద్యశాల:** రూ.40 కోట్లతో 100 పడకల మానసిక వైద్యశాల ఏర్పాటు చేశారు. ఈ మానసిక వైద్యశాలలో ఒ.పి, ఐ.పి, జైలు వార్డు, మానసిక రోగులకు సదరన్ క్యాంపు విభాగం, డీ అడిక్షిన్ వార్డు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే చైల్డ్ గైడెన్స్ క్లినిక్, ఓల్డేజ్ మానసిక వార్డు, బై పోర్ అఫెక్టివ్ డిజర్ క్లినిక్, సైకో థెరపి,ఫార్మో కో థెరపి వార్డులు ఏర్పాటు చేస్తున్నారు. వీటితో పాటు అక్యూపెన్సీ థెరపి, యోగా థెరపి, రిహాబిలిషేన్ సైక్రియాట్రిస్టు విభాగంగ,, ట్రాన్స్ మ్యాగ్నటిక్ స్టిములేషన్ (టి.ఎం.ఎస్) ఏర్పాటు చేశారు. టి.ఎం.ఎస్ సేవలు ఈ కేంద్రంలోనే ప్రత్యేకంగా అందనున్నాయి. వైద్యులు, సిబ్బంది, సైక్రియాట్రిస్టు సోషల్ వర్కర్స్ నియామకాలు చేపట్టారు.మానసిక వైద్యశాల సూపరింటెండెంట్ వెంకటరాముడు మాట్లాడుతూ రాయలసీమ నెల్లూరు జిల్లాలతో పాటు నెల్లూరు, ఒంగోలు జిల్లాల కు చెందిన వారు వైద్య సేవలు పొందనున్నారన్నారు. గతంలో మానసిక వైద్యం కోసం గతంలో వైజాగ్ , ఎర్రగడ్డ కు వెళ్లేవారన్నారు. మానసిక రోగులకు కోర్టులకు తరలించాలంటే న్యాయమూర్తుల అనుమతి తీసుకుని వెళ్లేవారన్నారు. ప్రస్తుతం ఆసుపత్రి దగ్గరగా వుండడంతో ఇక్కడే చూసుకోవచ్చన్నారు. 2017 మెంటల్ హెల్త్ ప్రకారం అనే మార్పులు వచ్చాయన్నారు. ఈ ఆసుపత్రులను రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

**క్యాన్సర్ కేర్ వైద్యశాల:** క్యాన్సర్ ఆసుపత్రి 100 బెడ్స్‌తో నిర్మించారు. ఇందు లో క్యాన్సర్ పరీక్షలు రేడియేషన్ అంకాల జీ, సర్జికల్ అంకా లజీ, మెడికల్ అం కాలజీ వైద్య సేవలు అందనున్నా యి. గతంలో క్యాన్సర్ బారిన పడిన రోగులు హైదరాబాద్ , బెంగుళూరు,చెన్నై తదితర నగరాలకు వైద్య సేవల కోసం వెళ్లే వారు ప్రస్తుతం ఇక్కడే వైద్య సేవలు అందనున్నాయి. క్యాన్సర్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి మాట్లాడుతూ క్యాన్సర్ రోగులకు మెగురైన వైద్య సేవలు అందిస్తామని, రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## 4.35 లక్షల ట్యాబుల పంపిణీ

**విశాలాంధ్ర- యర్రగుంట్ల :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు నేపథ్యాన్ని పురస్కరించుకొని గురువారం రాష్ట్ర వ్యాప్తంగా 8వ తరగతి విద్యార్థులకు రూ.638 కోట్ల వ్యయంతో 4.35లక్షల ట్యాబులను పంపిణీ చేస్తుండడం హర్షనీయమని వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎస్ షాహీద్ పేర్కొన్నారు. బుధ వారం ఆయన జిల్లా ప్రధాన కార్యదర్శి బోరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ అబ్దుల్‌ఖాదర్‌లతో కలిసి ఇక్కడి పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. విద్యార్థులను అన్ని రకాల పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయడంలో భాగంగా ఆధునిక ట్యాబులను అందజేయడం జరుగు తోందన్నారు.

## జిల్లా బీజేపీ మీడియా ప్యానలిస్ట్‌గా యర్నాగు భాస్కర్ రెడ్డి

**విశాలాంధ్ర-గాలివీడు:** అన్నమయ్య జిల్లా బీజేపీ మీడియా ప్యానలిస్టా రాయచోటి నియోజక వర్గ గాలి వీడు మండల వాసి యర్నాగు భాస్కర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర బీజేపీ మీడియా ఇన్చార్జ్ పాతూరి నాగభూషణం ఉత్తర్వులు విడుదల చేసారు. ఈయన విద్యార్థి నాయుకుడు గా ఇటీవల వికసిత్ భారత్ సంకల్పయాత్ర ద్వారా కేంద్ర పథకాలు, రాష్ట్రానికి కేంద్రసాయంపై ఉపన్యాసాల ద్వారా అవగాహన కల్పనకు కృషిచేసారు. గ్రామస్థాయి నుండి బీజేపీ సిద్ధాంతాలను వివరించి తద్వారా రానున్న ఎన్నికల్లో నరేంద్రమోడీ మూడవ సారి ప్రధానమంత్రి కావాలని లక్ష్యంతో కృషిచేస్తున్నారు. నాటి విద్యార్థి ఉద్యమాల పోరుబిడ్డ గా యర్రనాగు భాస్కర్ రెడ్డి నేడు బీజేపీ అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధిగా నియమించడం పట్ల జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అనంతరం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలో ఎన్నో ఆవిష్కరణలకు భూమిక అవుతున్న దన్నారు. దేశంలో అయిదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగియాని, అన్ని రాష్ట్రాల్లో నరేంద్రమోదీ పాలనకు ప్రజలు మద్దతుగా నిలిచారన్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్గఢ్ మూడు రాష్ట్రాల్లో విజయదుం దుభి మ్రోగించిన పార్టీ భారతీయ జనతా పార్టీ..అన్నారు.ఈ పదవి రావడానికి రాష్ట్ర అధ్యక్ష రాలు పురంధరేశ్వరి కి,జాతీయ కార్యదర్శి వై సత్య కుమార్ కి, అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షుడు సాయి లోకేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సమస్యల పై పోరాడేందుకు నేను వస్తున్నాను

**విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ :** నగరంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పై పోరాడేందుకు నేను వస్తున్నానని కడప అసెంబ్లి ఎమ్ ఎల్ ఏ అభ్యర్థి సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ అన్నారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతు త్వరలో అన్ని వర్గాల ప్రజల వద్దకు తాను వెళ్ళి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేవరకు కృషి చేస్తానన్నారు. నగరంలో పలు వీధుల్లో రోడ్లు,డ్రైనేజీ సమస్యలున్నాయన్నారు. ప్రభుత్వం కంది బెడలు అందిస్తామని ప్రకటించిన చాలా ప్రాంతాల్లో రేషన్ ఆపరేటర్లు ఇవ్వడం లేదని తన దృష్టికి వచ్చిందన్నారు.తాను వీధి,వీధి వాడ వాడ పాదయాత్ర,గడప గడపకు సలావుద్దీన్ కార్యక్రమం చేపడతామన్నారు.నలుగేళ్ల ముందు దేవుని కడప చెరువు కట్టను ట్యాన్క్ బండ్ చేస్తా మని సీఎం శంఖుస్థాపన చేసిన విషయం అందరికి తెలిసిందే! అయితే విస్మరించడం మంచి సంస్కృతి కాదన్నారు. రవీంద్రనర్ గుర్రాల గడ్డ, లా కాలేజి నాగరాజుపేట అనుసంధాన బ్రిడ్జి నిర్మాణాలు త్వరగా చేపట్టాలన్నారు.అలాగే హజ్ హౌస్ మిగిలిన పనులు కూడా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల నోటిఫికేషన్ ముందే ఈ పనులు జరగాలని లేకుంటే అన్ని తడి ఇసుక పై గీచిన గీతలవుతాయన్నారు.ఏది ఏమైనా ఇక ప్రజాసేవయే తన జీవిత లక్ష్యమన్నారు.

## సిమెంట్ పరిశ్రమను సందర్శించిన కేఎస్ఆర్ఎం విద్యార్థులు

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో బీ టెక్ సివిల్ ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం అభ్యసిస్తున్న విద్యార్థులు అండర్ గ్రాడ్యుయేట్ కరికులంలో బాగంగా నేడు ప్రముఖ భారతీ సిమెంట్ ఖర్మగారాన్ని సందర్శిం చారు. ఈ సందర్భంగా పరిశ్రమ నిపుణులుసివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు సందర్శనం ద్వారా సిమెంట్ తయారీ ప్రక్రియ, ఉపయోగించిన యంత్రాలు ఆధునిక సాంకేతిక, విధ్యార్థులకు సైద్ధాంతిక భావనలు ఉత్పత్తి ప్రక్రియను ప్రత్యక్షంగా గమనించడం, నిర్మాణ రంగంలో సిమెంట్ తయారికి ఉపయోగించే ముడి పదార్థం అవశ్యకత గురించి విద్యార్థులకు సందేశాలను విపులంగా వివరిం చిన చీఫ్ మేనేజర్ హ్యూమన్ రీసోర్స్ ఏస్ వి గోపాల్ రెడ్డికీ, చీఫ్ మేనేజర్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ పి.భార్గవ్ రెడ్డి కి, చీఫ్ మ్యానుఫ్యాక్చర్ ఆఫీసర్ సాయి రమేష్‌కీ, అదేవిదంగా భారతీ సిమెంట్ పరిశ్రమ యాజ మాన్యానికి, కందుల గ్రూప్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ ప్రేమ్ కుమార్ ,సివిల్ ఇంజనీరింగ్ విభాగాధి పతి డాక్టర్ ఎన్ అమరనాథ్ రెడ్డి కృతజ్ఞతలు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జీ.వెంకటేశ్వర్లు, వి. వెంకట సుబ్బమ్మ, వై.దస్తగిరి తదితరుల పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకలు

**విశాలాంధ్ర- కడప :** కడప లోని "సెవెం త్ డే అడ్వెం టిస్ట్ "సెక్షన్ ఆఫీస్ లో "సెమీ క్రిస్మస్ "కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రెసి డెంట్ ఎంఎం శ్యాంసన్ క్రైస్తవులు ప్రేమ, దయ, ఆదరణ కలిగి జీవించాలని క్రీస్తు చెప్పి నట్లుగా అవసరతలో ఉన్న వారికి సహా యం చేయాలనీ సందేశం ఇచ్చారు. కడప, అన్నమయ్య, పుట్టపర్తి, అనంత పు రం జిల్లాలోని పని చేస్తున్న పాస్టర్లకు, వారి సతీమనులకు దాతల ద్వారా బట్టలు పంపిణిచేశారు, తరువాత ప్రేమ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెం ట్ శాంసన్, సెక్రటరీ ఎలీషా, ట్రెసరర్, రాంబాబు, డైరెక్టర్స్, ప్రకాష్, జాన్, శు భాషిణి పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.. ఎమ్మెల్యే చింతల

**విశాలాంధ్ర-గుర్రంకొండ:**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడప కార్యక్రమంలో పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి గురువారం గుర్రంకొండ పట్టణంలోని తాలీంవీధి, ముబారక్ నగర్ల, బలిజిగడ్డలో గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి ఎంత చేరింది . వాలంటీర్ల ద్వారా చదివి వినిపించారు అలాగే అనేక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తీసుకురావడంతో .అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించడానికి ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సమ్రీన్ ముక్తియార్, మండల ప్రత్యేక ఆహ్వానితుడు అప్పల. ఆర్బికె చైర్మన్ జయచంద్రారెడ్డి, సుధీర్ రెడ్డి, గుర్రంకొండ మాజీ సర్పంచ్ జమీర్ అలీ ఖాన్, ఎంపీటీసీ కదిరుల్ల, ఎల్వి రమణ, ప్రకాష్ రెడ్డి, నాగేంద్ర, సాంబశివరెడ్డి నల్లకాసుల శేఖర్, రెడ్డమ్మ కొండ చైర్మన్ నరసింహారెడ్డి వైసీపీ కరుణాకర్ నాయకులు శ్రీని వాసులు నాయన శివశంకర్ డాక్టర్ పురుషోత్తం రెడ్డి రాజ గోపాల్ సుబ్బయ్య మురాషావలి ఎంపీడీవో వెంకటేశులు అధికారులు ప్రజాపతి పాల్గొన్నారు.

## 40 అడుగుల వైయస్సార్ పార్టీ జెండా ప్రతిష్టాపన

**విశాలాంధ్ర-గుర్రంకొండ :** రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా .గుర్రంకొండ జడ్పిటిసి ముక్తియార్ సమ్రీన్ 40 అడుగుల వైసీపి గుర్తు ఫ్యాను స్థానిక బస్టాండ్ లో ఏర్పాటు చేయడం అందరికీ ఆకట్టుకున్నది. వైఎస్ ఆర్సిపి పార్టీ గుర్తు ఫ్యాన్ కావడంతో గాలికి తిరుగుతూ ఉండడంతో స్థానిక ప్రజలలో చర్చనీయాంసంగా మారింది. జెండా క్రింద ప్రయాణికులకు కూర్చునుటకు సౌకర్యం కొరకు సిమెంటు బల్లలు ఏర్పాటు చేశారు. ప్రయాణికులు సంతోష వ్యక్తపరుస్తున్నారు. బస్టాండ్లో ఎక్కడ బస్ షట్టర్ లేకపోవడం . ప్రస్తుతం ఈ బల్లలు ఏర్పాటు చేయడంతో ప్రయాణికులు సంతోష వ్యక్తపరుస్తున్నారు.

## ఆర్.బి.కె కేంద్రాన్ని తనిఖీ చేసిన వ్యవసాయాధికారి చంద్రనాయక్

**విశాలాంధ్ర-గుర్రంకొండ :**మండలంలో సరిమడుగు ఆర్ బి కే కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ తనిఖీ గురువారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబి సీజన్కి సంభందించి పంటల నమోదు కచ్చితంగా చేయాలి. అలాగే సిబ్బంది ఎరువుల అయ్యేపోయిన వెంటనే ఎరువులు తెప్పించు కోవాలి. రైతులకు అందుబాటు స్టాఫ్ ఉండాలి ఎప్పటికప్పుడు రిజిస్టర్లు నమోదు చేసి ఆన్లైన్లో ఉంచాలని కోరారు. మండల ఏవో రత్నమ్మ పాల్గొన్నారు.

## మహిళ మెడలో గొలుసు చోరీ

**విశాలాంధ్ర- మదనపల్లి :** పాల డిపో వద్ద ఒంటరిగా ఉన్న మూగ మహిళ మెడలో గుర్తు తెలియని యువకుడు బంగారు గొలుసు చోరీ చేసిన సంఘటన బుధవారం సాయంత్రం మదనపల్లిలో జరిగింది. ఇందుకు సంబంధించి టూ టౌన్ ఎస్ఐ సి వెంకటసుబ్బయ్య కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. పట్టణంలోని నిమ్మనపల్లి సర్కిల్ వద్ద పాల డిపో నిర్వహిస్తున్న మూగ మహిళ లక్ష్మీదేవి (75) సాయంత్రం ఒంటరిగా పాలను కొనుగోలు చేస్తున్నాడని గుర్తించిన గుర్తుతెలియని యువకుడు లక్ష్మీదేవి మెడలో బంగారు గొలుసు లాక్కుని పరారయ్యాడు. బాధితురాలు కేకలు వేస్తున్న స్థానికులు ఎవరు స్పందించకపోవడంతో నిందితుడు తప్పించుకున్నాడు. బంగారు గొలుసు చోరీ స్థానికంగా ఉన్న ఇంతే సీసీ కెమెరాలు నమోదు కావడంతో ఆ దిశగా 2 టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుని కోసం తీవ్రంగా గాలిస్తున్నారు..

## అరణ్యవాసం ముగిసింది.. అధికారంలోకి రాబోతుంది – తులసిరెడ్డి

**విశాలాంధ్ర-ఒంటిమిట్ట :** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి అరణ్యవాసం ముగిసిందని కాంగ్రెస్ పార్టీ మీడియా ఛైర్మన్ డా.యన్. తులసిరెడ్డి అన్నారు. బుధవారం ఒంటిమిట్టలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో పదేళ్ల తర్వాత అరణ్యావాసం ముగించుకుని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అదే విధంగా రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని తులసిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తూనే ఆరు సూత్రాల కార్యక్రమం అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో రైతులు అప్పులు ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. అప్పులు ఊబి నుండి బయట పడేసందుకు వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తుందన్నారు. ఈ మీడియా సమావేశంలో కడప జిల్లా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి మనోహర్ బాబు, పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, అమర్, ఉత్తన్న, సుబ్బారాయుడు, వినయ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వైవీయూ డిగ్రీ పరీక్షలు షురూ

### తొలిరోజు ఆరుగురు విద్యార్థులు డీబార్

**విశాలాంధ్ర-కడప వైవీయూ :** యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని 79 డిగ్రీ కళాశాలల్లో బిఎ, బిబిఏ, బిసిఎ, బీకాం, బీఎస్సీ, బీఒక్ 1,3,5 సెమిస్టర్ విద్యార్థుల పరీక్షలు 56 కేంద్రాల్లో బుధవారం మొదలయ్యాయి. 35,562 మంది విద్యార్థులు రాసే ఈ పరీక్షల విశ్వవిద్యాలయ ఉపకులపతి చింతా సుధాకర్ మార్గదర్శకంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్.ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తొలి రోజు 1, 5 సెమిస్టర్ పరీక్షల్లో 6 మంది విద్యార్థులు కాపీలు రాస్తూ పట్టుబడి డీబార్ అయ్యారన్నారు. జిల్లాలోని అన్ని కేంద్రాలకు అబ్జర్వర్లను పంపామన్నారు. అలానే హై పవర్ కమిటీ సభ్యులు తనిఖీలు నిర్వహించారన్నారు. పరీక్షలు ప్రశాంతంగా మొదలయ్యాయని తెలిపారు.

## రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రి వైఎస్ జగన్

**విశాలాంధ్ర-ఒంటిమిట్ట :** సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శాశ్వత ముఖ్యమంత్రిగా ఉంటారని రాచగుడిపల్లె ఎంపీటీసీ నలుగొండు లక్ష్మీదేవి, వైసీపీ మండల యువ నాయకులు నలుగొండు వెంకటసుబ్బారెడ్డి (ఎన్ఆర్ఐ, కువైట్) అన్నారు. బుధవారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 52వ పుట్టిన రోజు సందర్భంగా రాచగుడిపల్లె సచివాలయంలో వైఎస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డికి చెందిన 10 ఫ్లెక్సీలను ఒంటిమిట్ట ఎండీఓ ఆఫీసు వద్ద స్థానిక రామాలయం కూడలి వద్ద, స్థానిక హరిత హోటల్ వద్ద, రాచగుడిపల్లె సచివాలయం వద్ద, రాచపల్లెలో 1, హ్యాపీ బర్త్‌డే సీఎం అంటూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ నలుగొండు సుబ్బారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేస్తోందన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రిని ఆదర్శం చేసుకొని దేశంలోని పథకాలకు ఆకర్షితులై పథకాలు కొనసాగుతున్నాయన్నారు.

## గోవింద భక్తులకు ఉపాధ్యాయుడు అల్పాహారం

**విశాలాంధ్ర-సుండుపల్లె :** కడప,అన్నమయ్య జిల్లాల్లోని సుదూర ప్రాంతాల నుండి పాదయాత్ర చేస్తూ తిరుమలేశుని వైకుంఠ ఏకాదశి దర్శనానికి వెళుతున్న సుమారు నాలుగు వందల మంది భక్తులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యర్రావారిపాళ్యంలో పనిచేస్తున్న హిందీభాషా ఉపాధ్యాయులు శ్రీ సదాశివరెడ్డి యర్రావారిపాళ్యం సంతగేటు వద్ద ఫలహారం ఏర్పాటు చేశారు.వితరణలో భాగంగా ప్రతి భక్తునికి తేనీరు,బిస్కెట్ ప్యాకెట్,సుండలు, మరియు ఫలాలను అందజేశారు.ప్రతిఏటా ఈవిధంగా పాదయాత్రికులకు అల్పాహారం,ఫలహారం అందిస్తున్న శ్రీ సదాశివరెడ్డిని యాత్రికులు, మండల ఎంఈఓ బాలసుబ్రహ్మణ్యం,పాఠశాలప్రధానోపాధ్యాయులు శ్రీహరి, ఉపాధ్యాయులు అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవింద భక్తులకు అల్పాహారం అందించడం చాలా సంతోషమని ప్రతి ఏటా ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు.

## ఐడెంటిఫైడ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిట్స్

**విశాలాంధ్ర-మదనపల్లి :**మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కు మాట్ ల్యాబ్ మెట్ట ల్యాబ్ నుంచి అరుదైన గుర్తింపు లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. జాతీయ స్థాయిలో మాట్ ల్యాబ్ మెట్ట ల్యాబ్ కాలేజ్‌వైడ్ క్రెడెన్షియల్ ప్రోగ్రామ్‌లో భాగంగా కళాశాలలోని విద్యార్థులు, అధ్యాపకులు మాట్ ల్యాబ్ సాఫ్ట్వేర్‌ను అధిక భాగంలో ఉపయోగించి వివిధ పరిశోధనలు ను చేసినందుకు గాను ఐడెన్టిఫైడ్ ఇన్స్టిట్యూట్ గుర్తింపు లభించిందని ఆయన అన్నారు.బెంగళూరు కు చెందిన మాత్ వర్క్స్ ఎడ్యుకేషన్ సేల్స్ మేనేజర్ జహిదా వసీం చేతుల మీదుగా గుర్తింపు ధ్రువికరణ పత్రాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్‌కు అందజేశారు. జాతీయ స్థాయిలో 40 కళాశాలలకు ఈ గుర్తింపు రాగ అందులో మిట్స్ కళాశాల ఒకటని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్లేస్మెంట్లో ఉత్తీర్ణత సాధించిన ఆదిత్య కళాశాల విద్యార్థులు

**విశాలాంధ్ర - మదనపల్లి :**తిరుపతిలోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్ టెలికాం సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీవారు జరిపిన ఈ ప్లేస్మెంట్ ఇంటర్వ్యూలలో మదనపల్లి ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ చదువుతున్న కె. హేమ కిరణ్ సాయి, ఎల్. హేమ తరుణ్ సెలెక్ట్ అయ్యారు. ఈ కంపెనీ హెడ్ ఆఫీస్ గౌతమ్ బుద్ధ నగర్, ఉత్తర ప్రదేశ్, యూపీ. ఈ ప్లేస్మెంట్స్ లో ఉత్తీర్ణులైన ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తిరుపతిలోని రేణిగుంట నందు ఉద్యోగం చేయవలసి ఉంటుంది. వీరి డెసిగ్నేషన్ గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ ట్రైనీ వీరికి సంవత్సరానికి 2.4 ప్యాకేజీ ఇవ్వబడుతుంది. వీరిని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగారెడ్డి గారు అభినందిస్తూ వీరు భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభినందించారు. డాక్టర్ వి. వి. ఎన్. భాస్కర్ హెడ్ ఆఫ్ మెకానికల్ వారు విద్యార్థులను ఉద్దేశిస్తూ వీరు టెక్నాలజీని ఉపయోగించుకొని భవిష్యత్తులో ముందుకెళ్లాలని వివరించారు. ఈ కార్యక్రమంలో టి. పి. ఓ మనోజ్ కుమార్ మరియు అధ్యాపకులు ఎన్ వెంకటరమణారెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు పండ్లు పంపిణీ

**విశాలాంధ్ర-గాలివీడు:**గత రెండు రోజుల కిందట గాలివీడు మండల కేంద్రం నుండి తిరుమల పాదయాత్రకు బయలుదేరిన శ్రీ వేంకటేశ్వర స్వామి గోవింద మాల భక్తులకు బాకరా పేట సమీపంలో వెళుతున్న సందర్భంలో మండల వైకాపా కన్వీనర్ వైస్ ఎంపిపి యదు భూషణ్ రెడ్డి బుదవారం పండ్లు ఫలహారాలు అందించారు. కాలినడకన వెళ్ళే భక్తులందరూ భక్తి శ్రద్ధలతో తగిన జాగ్రత్తలను పాటిస్తూ గోవిందుని స్మరిస్తూ ప్రయాణం కొనసాగించాలని,శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలను సుఖ సంతోషాలతో ఉంచాలి అని వేడుకున్నారు. వైస్ ఎంపిపి వెంట వైసిపి నాయుకులు బ్రహ్మానంద రెడ్డి, వెలిగల్లు విశ్వనాధ రెడ్డి తదితరులు వున్నారు.

## బాల్య వివాహాలు నిర్మూలించడమే ప్రభుత్వ ధ్యేయం

**విశాలాంధ్ర-మదనపల్లి :**బాల్యవివాహాల నిర్మూలనకు మండల స్థాయి అధికారుల సమన్వయ సమావేశం . గురువారం ప్రొడ్ సంస్థ అధ్వర్యంలో మండల స్థాయి అధికారుల సమన్వయ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సి డి పి ఓ మాట్లాడుతూ బల్య వివాహాల నిర్మూలన కోసం ప్రభుత్వం అనేక చట్టాలను అమలు చేస్తున్నప్పటికి,ప్రజలు యదావిధిగా చిన్న పిల్లలకి ముఖ్యంగా అమ్మాయిలకి 18సం,, కాకుండానే పెల్లిల్లు చేసేస్తున్నరన్నారు, ఇది చట్ట రీత్యా నేరమని తెలిసినా ఇలాచేయడం దారుణమన్నారు జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలో, కాలేజీలలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అడిషనల్ డి ఏం హెచ్ ఓ లక్ష్మి మేడం మాట్లాడుతూ చిన్న వయసులో పెళ్ళిళ్ళు చేయడం వలన వచ్చే ఆరోగ్య సమస్యలు ముఖ్యంగా చిన్నవయసులో గర్భం దాల్చడం, డెలివరీ సమయంలో సమస్యలు రావడం తల్లి, బిడ్డలు ప్రమాదాలకు గురి కావడమే కాకుండా, భవిష్యత్తులో గర్భకోశ వ్యాధులు వస్తున్నాయని తెలిపారు ఈ సందర్భంగా ఏం ఇ ఓ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలన్నారు కార్యక్రమంలో సూపర్వైజర్ లు ఏం ఎస్ కె లు ఉపాధ్యాయులు సిబ్బంది ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కె.ప్రమీల, మండల కోఆర్డినేటర్.రాధా రాణి, ఆల్తఫ్,సంపూర్ణ,లక్ష్మి, నరసింహ తదితరుల పాల్గొన్నారు.

## వికలాంగులకు ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేయాలి:సిపిఐ

**విశాలాంధ్ర-బద్వేల్:** బద్వేల్ పట్టణంలోని దాదాపు 2000 మంది పైబడి విభిన్న ప్రతిభావంతులు ఉన్నారని వారికి ఇళ్ల స్థలాలు కేటాయించి 5 లక్షల రూపాయలతో పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం పక్కనే ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి పెద్దుల్లపల్లి బాలు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా వికలాంగుల కాలనీ ఏర్పాటు చేయాలని అధికారులు చుట్టూ తిరిగినప్పటికీ అధికారులు స్పందించలేదని ఆయన అన్నారు. అధికారులు వారి ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని మూడు సెంట్ల ఇంటి స్థలాన్ని ఏర్పాటు చేసి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలన్నారు. లేని పక్షంలో బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి వికలాం గులతో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భూ పోరాటం చేసి వారికి ఇళ్ల స్థలాలు పంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పి వెంకటరమణ ఏరియా కార్యవర్గ సభ్యులు పీవీ రమణ జి ఎల్ నరసింహ ఈ నాగేష్ పట్టణ నాయకులు మునిరత్నం సలోమి ఖాజాబీ ఓబులమ్మ వికలాంగుల నాయకులు జగన్, కదిరుల్ల ఖాదర్ బాషా ప్రసన్నకుమార్ కేశవ మాబు జగన్ పాల్గొన్నారు.

## ప్రజలు చంద్రబాబును నమ్మరు:జడ్పీటిసి

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** రాష్ట్రంలోని ప్రజలు చంద్రబాబు ఎన్ని అబద్ధాలు చెప్పినా ఎన్ని కుయుక్తులు పడిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని జడ్పీటిసి యువనేత నరేన్ రామంజుల రెడ్డి అన్నారు బుధవారం నగరంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ముఖ్యమంత్రి అభ్యర్థులు పాదయాత్ర చేసేవారు. మొట్టమొదటిసారిగా పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. టీడీపీ ప్రకటించిన హామీలు అన్ని భూటకమే అని దుయ్యబడ్డారు.ప్రజలను మభ్య పెట్టేందుకు, ప్రభుత్వం పై దుష్ప్రచారం చేయడం చాలా యుడ్డూరంగా ఉందన్నారు.పేద ప్రజలకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తుంటే టిడిపి వాళ్లు బురదజల్లే కార్యక్రమం చేయడం తగదు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ బాలయ్య యాదవ్, వైసిపి నాయకులు సుబ్బరాయుడు, మైనార్టీ నాయకులు షఫీ, కళా యాదవ్, మస్తానయ్య,, జానీ తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువకులం పాదయాత్ర విజయవంత మైందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అల్లం ఖాన్ పల్లె లక్ష్మీ రెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద యువగలం పాదయాత్ర విజయోత్సవ సంబరాలు బాణాసంచ పేల్చి స్వీట్స్ పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన పోవాలని ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ మా నాయకులు నారా లోకేష్ జనవరి 27 తేదీన చిత్తూరు జిల్లా కుప్పం నుండి యువగళం పాదయాత్ర ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, 13 వ డివిజన్ ఇంచార్జ్ బోగిరెడ్డి ఓబుల్ రెడ్డి,మాజీ వార్డు నెంబర్ జయరాం రెడ్డి, తెలుగు యువత నగర ప్రధాన కార్యదర్శి హరినాథ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కుమారుడు మురళి మోహన్ రెడ్డి, స్టేట్ మైనార్టీ కార్యదర్శి నజీర్, 47వ డివిజన్ సీనియర్ నాయకులు వీరభద్రయ్య, కడప జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి, 39 వ డివిజన్ సీనియర్ నాయకులు ఇలియాజ్, గౌస్ పీరు, చాన్ బాషా, మహిళా సీనియర్ నాయకులు చిప్పాగిరి మీనాక్షి, తాటగిరి నిర్మల, అమరావతి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ ఎస్టీ సెల్ కన్వీనర్‌గా కాలనీ చిన్న

**విశాలాంధ్ర-పీలేరు:**-వైస్సార్సీపీ ఏస్ టీ సెల్ కన్వీనర్ గా కాలనీ చిన్న రెండోసారి ఎంపిక అయ్యారు. ఎంపీ పెద్దిరెడ్డి మిద్దున్ రెడ్డికి ముఖ్య అనుచరుడిగా, విధేయతగా ఉంటు వారు తలపెట్టిన ఏ కార్యక్రమ మైన చురుగ్గ పాల్గొంటు పార్టీ బలోపేతం చేస్తు, పార్టీ గెలుపుకు కృషి చేశారు. దీంతో పార్టీ అధిష్టానం గుర్తించి గత ఏడాది ఎస్టీ సెల్ మండల కన్వీనర్‌గా ఎంపిక చేశారు.ఇక రెండోసారి కూడ వైస్సార్సీపీ ఎస్టీ సెల్ కన్వీనర్‌గా కాలనీ చిన్ననియామతులయ్యారు. ఈ సందర్బంగా చిన్న మాట్టాడుతూ తనపై నమ్మకంతో మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిద్దున్ రెడ్డి, పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రా రెడ్డిలతో పాటు వైసీపీ ముఖ్య నాయకులు, నేతలకు ప్రత్యేక ధన్యదాలు తెలిపారు.

# జగనన్న విదేశీ విద్యా దీవెన తోడ్పాటు: కలెక్టర్

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న విదేశీ విద్యా దీవెన తోడ్పాటు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఒక వరమని జిల్లా కలెక్టర్ గిరిషా పి.ఎస్ తెలిపారు. బుధవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి 2023-24సంవత్సరానికి "జగనన్న విదేశీ విద్యా దీవెన" మరియు "జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం" పథకాల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లాలో "జగనన్న విదేశీ విద్యా దీవెన" పథకం క్రింద 10మంది విద్యార్థులకు రూ.92.21 లక్షలు మరియు "జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం" క్రింద 6 మంది విద్యార్థులు రూ.6.50 లక్షలు లబ్ది పొందడం జరిగింది. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్ లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చదవగలిగే ప్రతిభ ఉండి కూడా పేదరికం కారణంగా ఆర్థిక పరిస్థితులు అనుకూలించక విదేశి విద్యా సంస్థల్లో చదువుకోవాలన్న కోరిక ఉన్న వారికి జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం బాసటగా నిలబడుతూ వారి విదేశీ విద్యకయ్యే పూర్తి ఫీజును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందన్నారు. అలాగే యూపీఎస్సీ నిర్వహించే అత్యున్నత సివిల్ సర్వీస్ లలో ఆంధ్రప్రదేశ్ యొక్క ప్రాతినిధ్యం పెంచేందుకు సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యర్థులకు జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహక పథకం ద్వారా రూ. ఒక లక్ష మరియు రూ.50 వేలు చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోంది. విద్యార్థులందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలి. విదేశీ విద్య ద్వారా లేదా సివిల్ సర్వీస్ ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకున్న పిదప మన రాష్ట్రాన్ని గుర్తుంచుకొని ఏదో ఒక విధంగా తిరిగి రాష్ట్రానికి మంచి చేయాలనే సంకల్పం కలిగి ఉండాలన్నారు. ఉన్నతమైన చదువులు చదివేందుకు రాష్ట్ర ప్రభుత్వం పేదవారికి ఎప్పుడూ తోడుగా ఉంటుందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగంలో అనేక విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చారు. అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన తదితర పథకాలను అమలు చేస్తున్నారు. నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలనే మార్చేశారు. పేద విద్యార్థులకు మంచి విద్యను అందించాలనే ఉద్దేశంతో ఇంగ్లిషు మీడియంతో పాటు విద్యార్థులకు బై జూస్ ద్వారా భోధన, ట్యాబ్ లను విద్యార్థులకు ఉచితంగా పంపిణి చేయడం జరిగింది. జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్ళాలంటే విద్యతోనే సాధ్యం. దీనిని దృష్టిలో ఉంచుకొని పోటీ ప్రపంచంలో ఎదిగేందుకు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని యువత ముందుకు వెళ్లాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం "జగనన్న విదేశీ విద్యా దీవెన" పథకం క్రింద 10మంది విద్యార్థులకు రూ.92.21 లక్షలు మరియు "జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం" క్రింద 6 మంది విద్యార్థులకు రూ.6.50 లక్షల మెగా చెక్కులను విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కలెక్టర్ మరియు జేసి అందజేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ డీడీ జాకీర్‌హుస్సేన్, బీసీ సంక్షేమశాఖ అధికారి సందప్ప, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే వ్యక్తి జగన్

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** ఎన్నికల వాగ్దానంలో ఎంతోమంది నాయకులు అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే వారిని జగన్మోహన్ రెడ్డి అలా కాకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి ఇచ్చిన హామీలలో 99 శాతం పూర్తి చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి దే అని సోషల్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్ అన్నారు. మంగళవారం నగరంలోని 26వ డివిజన్ కార్పొరేటర్ చిగురుపాటి నాగమణి డివిజన్ ఇంచార్జి చిగురుపాటి త్యాగరాజులు ఏర్పాటుచేసిన జగనన్నే మా నమ్మకం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ఆయన మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీని మొత్తం రుణం సొమ్మును నాలుగు దపాలుగా వారికి అందించడం జరిగింది అన్నారు. పిల్లలు చదువుకు అమ్మ ఒడి విద్యా దీవెన లకు సంబంధించిన సంవత్సరానికి 15000 ఇచ్చిన మాట ప్రకారం నేరుగా తల్లుల అకౌంట్లో జమ చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దే అన్నారు 45 ఏళ్లు నిండిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలకు చేయూత ద్వారా దశలవారీగా అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. రైతు లకు మేలు చేసే రైతు భరోసా కేంద్రాలను అన్ని మండల కేంద్రాలలో ఏర్పాటుచేసి రైతుల దగ్గరికి పరిపాలన ఇచ్చిన ఘనత వైసిపి ప్రభుత్వం ఉన్నారు. ప్రతి పేదవాడు కార్పొరేట్ వైద్యం అందే విధంగా ఐదు లక్షల ఉన్నదాన్ని 25 లక్షల రూపాయలు పెంచిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ప్రతి పేద విద్యార్థి చదువుకునే విధంగా పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ తో పాటు వసతి భోజనం అదనంగా సంవత్సరానికి 20000 రూపాయలు అందించిన ఘనత కూడా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందన్నారు. చంద్రబాబు ప్రజలను నమ్మించేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ మాకొద్దు బాబు అంటూ జగన్మోహన్ రెడ్డికే మద్దతు తెలుపుతున్నారని తెలిపారు. అనంతరం కార్పొరేటర్ నాగమణి డివిజన్ ఇంచార్జ్ త్యాగరాజు డివిజన్ అంతట కలిగి జగన్ అన్న మా నమ్మకం జగన్ అన్ని మాకు కావాలి అనే కార్యక్రమం ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వినోద్ కుమార్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సంపత్ కుమార్, కార్పొరేటర్ షంషీర్, ఎన్నారై తోట కృష్ణ, లక్ష్మీనారాయణ, శాంబాబు, కంచుపాటి బాబు, ఎన్టీ రామారావు, గజ్జల నాగు, సాయి, రెహమాన్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫీజులను రద్దు చేయాలి

**విశాలాంధ్ర-రాయచోటి:** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను రద్దు చేయాలని, మరియు వసతి గృహ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా సమితి ఆధ్వర్యంలో నేడు అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ వద్ద విద్యార్థులతో కలిసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాధవ్, కోటేశ్వరరావు లు మాట్లాడుతూ వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలోని అన్నమయ్య జిల్లా ప్రజలు కరువు, వలసలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఇతర ప్రాంతాలకు, దేశాలకు వలస వెళు తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం ప్రాణాలను అరచేతిలో పెట్టు కుని ప్రమాదవశాత్తు శవాలుగా మారి స్వదేశానికి వస్తున్నారని అన్నారు. ఇటువంటి తరుణంలో పంట చేతికి వచ్చే సమయంలో తుఫాను ప్రభావం వలన రైతులు తీవ్రంగా నష్టపో యారు కరువు, తుఫాను ప్రభావంతో అనేకమంది విద్యా ర్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని వారు అన్నారు.అన్నమయ్య జిల్లా వ్యాప్తం గా ఉన్నటువంటి వసతి గృహాల విద్యార్థులకు కనీస మౌలిక వసతులు , శాశ్వత భవనాలు లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కరువు ప్రాంత విద్యా ర్థులకు అన్ని రకాల ఫీజులను రద్దుచేసి, జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి వసతి గృహ విద్యార్థు లకు మౌలిక సదుపాయాలు, మరియు శాశ్వత భవనాలను నిర్మించి విద్యార్థుల యొక్క భవిష్య త్తుకు బాటలు వేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్, నాయకులు కార్తీక్ ,లోకేష్, మణికంఠ, జగదీష్, సుబ్రహ్మణ్యం ,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు డాడీ హోంలో సీఎం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -మైలవరం : రాష్ట్ర ముఖ్య మంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన మైలవరం లోని డాడీ హోమ్ లో ఘనంగా నిర్వహించ నున్నట్లు ఎంపిపి దంపతు లు చెరెడ్డి సావిత్రి, చెన్నకేశవ రెడ్డి లు బుధవారం సాయం త్రం తెలిపారు. ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ప్రతి సంవత్సరము అనాధ పిల్లల మధ్య జరపడం హర్షనీ యం అన్నారు. అలాగే అనాధ పిల్లలు మరియు వృద్ధులు మధ్య కేక్ కట్ చేసి డాడీ హెూం లోని పిల్లలందరికి ప్రత్యేక విందు ఏర్పాటు చేయడం జరుగుతుం దని పేర్కొన్నారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన వలసినదిగా కోరారు.

## దివ్యాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ
### క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మల మ డుగు అసెం బ్లీ నియోజక వర్గ పరిధి ముద్దనూరు మండలం యామవరం గ్రామానికి చెందిన దివ్యాంగులకు బుధవారం స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. అనంతరం ముద్దనూరు పట్టణం లోని మన్నా చర్చిలో జరిగిన కార్యక్రమంలో క్రిస్మస్ పర్వ దినాన్ని పురస్కరిం చుకొని ఎమ్మెల్యే తొలుత భారీ కేక్ కట్ చేసి పాస్టర్లకు మిఠాయిలు తినిపించారు. అలాగే పాస్టర్లకు బట్టలు, చిరు కానుకలు అందజేశారు. తదనంత రం అక్కడ ఏర్పాటైన భోజన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని స్వయంగా వడ్డించడంతో పాటు వారితో కలిసి భోజనం ఆరగించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హుండీ దొంగలు అరెస్టు

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం అంబకపల్లె గ్రామంలోని గంగమ్మ దేవాలయంలో రెండు నెలల క్రితం హుండీని పగులగొట్టి దొంగతనం చేసిన సంఘటనలో నిందితుడిని మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవికుమార్ మాట్లాడుతూ రాబడిన సమాచారం మేరకు పులివెందుల రూరల్ సీఐ బాలమద్దిలేటి ఆధ్వర్యంలో మురారిచింతల క్రాస్ వద్ద పులివెందుల-అంబకపల్లె ప్రధాన రహదారిలో వాహన తనిఖీలు చేపట్టామన్నారు. ఆ సమయంలో తనిఖీ చేస్తున్న మమ్మల్ని గమనించి కొంత దూరంలో ద్విచక్ర వాహనంలో పారిపోవాలని ప్రయత్నించారన్నారు. కానీ వారిని వెంబడించి పట్టుకున్నామన్నారు. ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తిని పట్టుకున్నామని, అయితే వెనుక బాగాన కూర్చున వ్యక్తి పరారయ్యారన్నారు. అతన్ని విచారించగా తన పేరు పవన్‌కుమార్ అని వృత్తి రీత్యా ఎలెక్ట్రీషియన్ పనిచేస్తుంటాడన్నారు. తన స్వగ్రామం సత్యసాయి జిల్లా తురకలపట్నం అని నిందితుడు వెల్లడించారన్నారు. తన స్నేహితులతో కలిసి పథకం ప్రకారమే గంగమ్మ దేవాలయం లో దొంగతనం చేసినట్లు, సిద్దవరం మండలంలోని గంగమ్మ ఆలయంలో కూడా దొంగతనం చేసినట్లు నిందితుడు అంగీకరించాడని ఎస్ఐ తెలిపారు. నిందితుడి నుంచి అంబకపల్లె దేవాలయానికి సంబంధించి రూ.35 వేలు, సిద్దవరం గంగమ్మ ఆలయానికి సంబంధించిన రూ.4200లను స్వాధీనం చేసుకున్నామని, నిందితుడిని కోర్టుకు హాజరురచగా మేజిస్ట్రేట్& రిమాండ్‌కు ఆదేశించినట్లు ఎస్ఐ వెల్లడించారు.



# డిజిటల్ విద్యా విధానానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత
## నేడు విద్యార్థులకు ట్యాబుల పంపిణీకి అన్ని ఏర్పాట్లు సిద్ధం

విశాలాంధ్ర -కడప : డిజిటల్ విద్యా విధానానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తున్నది అని జిల్లా విద్యాశాఖ అధికారి ఎద్దుల రాఘవరెడ్డి, సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం కడప నగరం లోని జిల్లా కలెక్టర్ కార్యాల యంలోని సభా భవనం నందు జిల్లాలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు కంప్యూటర్ ఆపరేటర్, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, మండల్ లెవెల్ అకౌంటెంట్లు, సీఆర్పీలకు విద్యాశాఖ కార్యక్రమాల పైన ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు గతంలో ఎవరు చేయని విధంగా డిజిటల్ విద్యా విధానం ద్వారా బోధన అభ్యసన జరుగుతుందని గుర్తు చేశారు.. విద్యార్థులకు బైజుస్ కంటెంట్ తో కూడిన ట్యాబులు అదే విధంగా తరగతి గదిలో బోధించడానికి ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, స్మార్ట్ టీవీలు ద్వారా బోధనా అభ్యసన జరుగుతుంది అని పేర్కొన్నారు. పాఠశాలకు మౌలిక వసతులకల్పన లో భాగంగా మనబడి నాడు నేడు కార్యక్రమం ద్వారా మూడు దశలలో పది రకాల పనుల ద్వారా త్రాగునీరు, టాయిలెట్స్ ప్రహరీ గోడ, గ్రీనరీ, వంటి వసతులను అన్ని రకాల ప్రభుత్వ పాఠశాలలకు సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దడం చేయడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థుల శ్రేయస్సు లక్ష్యంగా జగనన్న విద్యా కానుక ద్వారా విద్యార్థులకు 9 రకాల(బుక్స్, యూనిఫామ్, షూస్) వంటి వాటి వస్తువులు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు... జగనన్న గోరుముద్ద ద్వారా విద్యార్థులకు రాగి జావ, చిక్కి, పౌష్టిక ఆహారం అందించడం అందించడం జరుగుతుం దన్నారు.. అమ్మఒడి ద్వారా ఆర్థికంగా తల్లిదండ్రులు విద్యార్థులందరూ చదివించేందుకు అర్హత గల ప్రతి తల్లికి అందించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 21న రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు పంపిణీ జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు.. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చేయవలసిన పనులను క్లుప్తంగా వివరించడం జరిగింది. మండల వనరుల కేంద్ర సిబ్బంది అందరూ సమన్వయంతో జిల్లా కార్యాలయం నుంచి వచ్చిన పనులను వెనువెంటనే పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు, జిల్లా విద్యాశాఖ సెక్టార్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపన ఆత్మీయ పలకరింపు
## నాలుగున్నరేళ్లలో కలిగిన ప్రయోజనాలను వివరించిన ఎమ్మెల్యే
## పురపాలిక 12వ వార్డులో సుధీర్ పర్యటన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : అడుగడుగునా ఆత్మీయ పలకరింపులు..ఇంటింటా ఆశీర్వచనాలు..ఎదురేగి స్వాగ తాలు.. అందరినోటా ప్రశం సలు.. నాలుగున్నరేళ్లలో సంక్షే మ, అభివృద్ధి పథకాల ద్వారా చేసిన మంచిని వివరించి ఏవైనా సమస్యలుంటే అక్కడికక్కడే పరిష్కరించి ప్రజల ఆశీర్వాదం తీసుకున్నారు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి. స్థానిక పురపాలిక పరిధి వైస్ చైర్మన్ జైబున్నిసా ప్రాతినిధ్యం వహిస్తున్న 12వ వార్డులో బుధవారం వార్డు పర్యవేక్షకులు యూసఫ్, మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్యతో కలిసి జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డులో కలియతిరుగుతూ ప్రతి గడప వద్దకు వెళ్లి సమస్యలపై ఆరా తీశారు. అలాగే కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధి వివరాలతో కూడిన కరపత్రాలను అందజేశారు. పెద్ద మొత్తంలో ప్రయోజనం చేకూర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని ఆయన కోరారు. పింఛన్లు, ఇతరత్రా సంక్షేమ పథకాలు అందుతున్న తీరు తెన్నులను అడిగి తెలుసుకు న్నారు. నాయకులకు, దారి వెంబడి బాణాసంచా పేలు ళ్లతో ఘనస్వాగతం లభించిం ది. నేతలను దుశ్శాలువలు, పూలమాలలతో పలువురు సత్కరించారు. తేనేటి విందు ఇచ్చేందుకు పార్టీ శ్రేణులు ఉత్సాహం ప్రదర్శించారు. పలువురు మహిళలు ఎమ్మెల్యేను ఆప్యాయంగా పలుకరించడం కనిపించింది. ఈ సందర్భం గా వార్డులో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని ఎమ్మెల్యే పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకు న్నారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ షేక్ కరిముల్లాతో పాటు షేక్ అబ్దుల్ ఖాదర్, గౌస్‌మోదీన్, మగ్బుల్ బాష, మహబూబ్ బాష, అమీర్‌బాష, ఇస్మాయిల్, షర్ఫుద్దీన్, ఫక్రుద్దీన్, ఆర్ఎస్ షాహీద్, సుభాన్‌బాష, దివాకర్‌రెడ్డి, ఖాదర్‌వల్లి, అబ్దుల్ ఖాదర్, షామీర్, ఆరీఫ్, ఖాదర్‌బాష, మహ్మద్ ఆలీ, గఫూర్, గడికోట రషీద్, మహమ్మద్ రఫీతో పాటు పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాల య సిబ్బంది పాల్గొన్నారు.

# మా మాట నమ్మండి.. ఒక్క ఛాన్స్ ఇవ్వండి: కాంగ్రెస్

విశాలాంధ్ర-పులివెందుల: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కూడా ఒక్కసారి అవకాశం ఇవ్వండి మా మాట నమ్మండి అంటూ పులివెం దుల అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యుడు తిరుపాల్ రెడ్డి ప్రచారం చేపట్టారు. బుధవారం పులివెందుల, వేముల మండలంలో పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా హెూటళ్లు, దుకాణాలు తదితర ప్రాంతాల్లో ఆరు సూత్రాల అమలు కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు సూత్రాల అమలు కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు ఆ మేరకు మేనిఫెస్టో కూడా రూపొందిస్తార న్నారు. రూ.500 లకే వంట గ్యాస్ సిలిండర్. రూ.3 లక్షల వరకు వ్యవసాయ రుణమాఫీ. ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ.1500ల ఆర్థిక సాయం, ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా, కడపకు పరిశ్రమ ఏర్పాటుతోపాటు మరిన్ని విభజన అంశాలు నెరవేరుస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం ఇస్తే అభివృద్ధి ఏమిటో చూపిస్తా మన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు..

## పాదయాత్ర జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : బి కోడూరు మండలానికి పల్లె పల్లెకు రితీసన్న పాదయాత్ర ప్రవేశించడం జరిగింది.. మంగళవారానికి బి కోడూ రు మండలం ముగింపు చేసుకొని బద్వేలు మండలానికి ప్రవేశం చారు.. మండలంలో పల్లె పల్లెకు రితీశ్ అన్న పాదయాత్ర జయప్రదం చేసిన పది గ్రామ పంచాయతీల నాయకులకు కార్యకర్తలకు ఈ పాదయాత్రకు సహ రించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలిపిన బి.కోడూరు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రామ చంద్రారెడ్డి.. ఇదే ఉత్సాహంతో రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో బద్వేల్ నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయాలని ఆయన పేర్కొన్నారు.

## అంగన్వాడీలకు మద్దతు తెలిపిన వాణి శంకర్

విశాలాంధ్ర -రాజంపేట:తమ సమస్య లు పరిష్కరించాలంటూ అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు చేస్తున్న సమ్మెలో భాగంగా 9వ రోజు బుధవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. వీరికి సంఘీభావం తెలిపిన ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి జిల్లా అధ్యక్షురాలు మరియు టిడిపి అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షురాలు వాణి శంకర్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర- రామాపురం :-కర్నూలు - చిత్తూర్ 40వ జాతీయ రహదారి లోని రామపురం మండలం సుద్దమల్ల రోడ్డు క్రాస్ వద్ద బుధవారం సాయం త్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రైవేటు స్కూల్ బస్సును స్కూటర్ ఢీకొని స్కూటర్ లిస్టు హరి కిరణ్ రెడ్డికి గాయాలయ్యాయి. పోలీసుల కథల మేరకు యువరాలు ఇలా ఉన్నాయి. కడప పట్టణాము. ప్రకృతి నగర కు చెందిన హరి కిరణ్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి ఎస్బిఐ బ్యాంకులో క్యాషియర్ గా పనిచేస్తున్నాడు. డ్యూటీ పూర్తి చేసుకుని స్కూటర్లు కడపకు వెళు తుండగా శుద్దమల క్రాస్ వద్దకు రాగానే శుద్దమల్ల నుంచి రామాపురం వస్తున్న ప్రైవేటు స్కూల్ బస్సును స్కూటర్ ఢీకొంది. ఈ సంఘటనలో హరి కిరణ్ రెడ్డికి ఎడమ కాలు పూర్తిగా విరిగి తీవ్ర రక్త గాయాలయ్యాయి. సంఘ టన స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని గాయపడిన వ్యక్తిని చికిత్స కోసం కడప రిమ్సుకు తరలించారు. ఈ పేరుకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.